

చర్లపల్లి మీదుగా రైళ్ల రాకపోకలు

- ఇకపై ఎల్‌టీటీ, నాందేడ్, షిర్డీ ఎక్స్‌ప్రెస్‌లు సికింద్రాబాద్ వెళ్లవు

విశాఖపట్నం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): చర్లపల్లి స్టేషన్ మీదుగా రాకపోకలు సాగించేలా పలు రైళ్లను శాశ్వత ప్రాతిపదికన దారిమళ్లిస్తున్నట్టు సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. ఏప్రిల్ 22 నుంచి ముంబై-విశాఖ ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ (18520), 24 నుంచి విశాఖ-ముంబై ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ (08519) రైళ్లు చర్లపల్లి, అమ్ముగూడ, సనత్‌నగర్ మీదుగా రాకపోకలు సాగిస్తాయి. ఈ రైళ్లు మౌలాలి, సికింద్రాబాద్ స్టేషన్లకు వెళ్లవు. అలాగే ... మిగతా 8వ పేజీలో

మైనింగ్ మాఫియా

అనుమతులు లేకుండానే రాయి క్వారీలు నిర్వహణ

- బోరు బ్లాస్టింగులతో పేలుళ్లు
- బండరాళ్లు, రోడ్డు మెటల్, కంకర తరలింపు
- ఒక వే బిల్లుపై పదుల సంఖ్యలో టిప్పర్లలో రాయి రవాణా
- రాయల్టీ, జీఎస్టీ ఎగవేత
- గనుల శాఖ విజిలెన్స్ తనిఖీలు బేఖాతరు



మార్టూరులో అనుమతులు లేని ఒక క్వారీలో పేలుడు నిర్వహించడంతో దట్టంగా ఎగిసిన దుమ్ము, ధూళి

(అనకాపల్లి-ఆంధ్రజ్యోతి)

జిల్లాలో మైనింగ్ అక్రమార్కులు బరితెగించారు. ఎటువంటి అనుమతులు లేకుండా కొండలను పిండి చేసి నల్లరాయిని దర్జాగా అమ్ముకుంటున్నారు. మైనింగ్ అధికారుల కళ్లుగప్పి అనుమతులకు మించి, పరిధి దాటి రాయి తవ్వకాలు చేపడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పేలుడు సామగ్రి వినియోగించి బోరు బ్లాస్టింగ్‌లకు పాల్పడుతున్నారు. మొత్తం మీద నల్లరాయి, రోడ్డు మెటల్, కంకరను దోచుకుంటూ ప్రభుత్వానికి రాయల్టీ, జీఎస్టీ చెల్లించడం లేదు.

జిల్లాలోని రాంబిల్లి మండలంలో నేవీ ప్రత్యామ్నాయ ఆపరేషన్ బేస్ (ఎన్ఏవోబీ) ఏర్పాటు అవుతున్న విషయం తెలిసిందే. సముద్ర తీరంలో జెట్టీ నిర్మాణానికి, బ్రేక్ వాటర్స్ కోసం భారీ ఎత్తున నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ పనులకు పెద్ద పరిమాణంలో వుండే బండరాళ్ల అవసరం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న అనకాపల్లి, నర్సీపట్నం, నాతవరం, రోలుగుంట, మాకవరపాలెం, చోడవరం, మాడుగుల, కె.కోటపాడు, దేవరాపల్లి మండలాల్లో రాయి క్వారీల నిర్వాహకులు (చాలా వరకు అనుమతులు లేకుండా..), నేవల్ బేస్ పనులకు బండరాళ్ల సరఫరా కోసం సంబంధిత కాంట్రాక్టర్లతో ఒప్పందాలు చేసుకున్నారు. ఆయా మండలాల్లోని క్వారీల నుంచి నిత్యం వందలాది టిప్పర్లలో బండరాళ్లను తరలిస్తున్నారు.



నంబర్ ప్లేట్లు సరిగా లేని భారీవాహనాల్లో తరలిస్తున్న నల్లరాయి

జిల్లాలో గనుల శాఖ అనుమతి వున్న రాయి/కంకర క్వారీలు 60 మాత్రమే ఉన్నాయి. కానీ ఒక్క అనకాపల్లి డివిజన్‌లోనే ఎటువంటి అనుమతులు కేకుండా 150కిపైగా క్వారీలు నడుస్తున్నాయి. అనకాపల్లి మండలంలోని మార్టూరు, మామిడిపాలెం, మాకవరం, ఊడేరు, కుంచంగి, కూండ్రం పరిసరాల్లో అనుమతి లేని రాయి క్వారీలు పదుల సంఖ్యలో ఉన్నాయి. నర్సీపట్నం డివిజన్‌లో నర్సీపట్నం, నాతవరం, రోలుగుంట, మాకవరపాలెం, చోడవరం, మాడుగుల, కె.కోటపాడు, దేవరాపల్లి మండలాల్లో కూడా కంకర క్వారీలు అక్రమంగా నడుస్తున్నాయి.

బోరు బ్లాస్టింగులు!

జిల్లాలో ఏ ఒక్క క్వారీలో కూడా బోరు బ్లాస్టింగులకు (డ్రిల్లింగ్ యంత్రంతో కొండపై వరుసగా పెద్ద పెద్ద రంధ్రాలు పెట్టి, వాటిల్లో మందుగుండు సామగ్రిని పెట్టి పేలుస్తారు.) అనుమతులు లేవు. కానీ అత్యధిక క్వారీల నిర్వాహకులు ... మిగతా 8వ పేజీలో

బండరాళ్లు రవాణా చేస్తున్న రెండు లారీలు సీజ్



గనుల శాఖ అధికారులు పట్టుకున్న లారీ

మునగపాక, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): వే బిల్లులు లేకుండా బండరాళ్లను రవాణా చేస్తున్న రెండు లారీలను మైనింగ్ అధికారులు సీజ్ చేశారు. గనుల శాఖ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏడీ అశోక్ కుమార్ మండలంలోని నాగులాపల్లి జంక్షన్‌లో బండరాళ్లను రవాణా చేస్తున్న భారీ వాహనాలను ఆపి, అనుమతి పత్రాలు అడిగారు. డ్రైవర్లను చూపకపోవడంతో లారీలను పోలీసు స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసినట్టు మైన్స్ అధికారులు తెలిపారు.

నదుల్లో అడ్డగోలుగా ఇసుక తవ్వకాలు

భారీ గోతులతో నీటి పథకాలకు ముప్పు



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర. పక్కన సీఈవో నారాయణమూర్తి



జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలకు హాజరైన సభ్యులు, అధికారులు

- జడ్పీ స్థాయీ సంఘ సమావేశాల్లో సభ్యులు ఆందోళన
- అనకాపల్లిలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలి
- మునగపాక సభ్యుడు పెంటకోట సత్యనారాయణ
- అంగన్‌వాడీల్లో డ్రాపౌట్స్ పెరుగుతున్నాయి
- కె.కోటపాడు సభ్యురాలు అనూరాధ
- అర్హులకు పింఛన్లు, పక్కా ఇళ్లు మంజూరు చేయాలని పలువురు సభ్యుల వినతి

విశాఖపట్నం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి జిల్లాలోని నదుల్లో అడ్డగోలుగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని, దీనివల్ల ఆయా నదుల్లో ఉన్న రక్షిత మంచినీటి పథకాలు ప్రమాదంలో పడ్డాయని పలువురు జడ్పీటీసీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన శనివారం జడ్పీ సమావేశ మందిరంలో ఒకటి నుంచి ఏడు వరకు స్థాయీ సంఘాల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటవురట్ల జడ్పీటీసీ సభ్యురాలు సిద్దాబత్తుల ఉమాదేవి మాట్లాడుతూ, తమ మండలంలోని నదుల్లో ఇసుక తవ్వకాల వల్ల నీటి ప్రవాహాల దిశ మారుతున్నదని, దీంతో రక్షణ గట్లకు ముప్పు వాటిల్లుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. నదుల్లో నీటి పథకాల పంప్ హౌస్‌లకు అతి సమీపంలో ఇసుక తవ్వడంతో భారీ గోతులు ఏర్పడుతున్నాయని, దీంతో ఆయా నీటి పథకాలు కూలిపోయే ప్రమాదం వుందని అన్నారు. దీంతో గనుల శాఖ అధికారులు స్పందిస్తూ.. ఇసుక అక్రమ తవ్వకాలను అడ్డుకుంటామని చెప్పారు.

మునగపాక జడ్పీటీసీ సభ్యుడు పెంటకోట సత్యనారాయణ మాట్లాడుతూ, జిల్లాలో పాయకరావుపేట నుంచి సబ్బవరం వరకు జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, క్షతగాత్రులను కేజీహెచ్‌కు తీసుకెళ్లేలోగా చనిపోతున్నారని అన్నారు. విలువైన ప్రాణాలు కాపాడడానికి అనకాపల్లిలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు బదులిస్తూ.. ప్రస్తుతం అనకాపల్లిలో ట్రామా కేర్ సెంటర్ ఉందని, అయితే అన్ని సదుపాయాలతో నిర్మిస్తున్న విశాలమైన భవనంలోకి త్వరలో మార్చుతామని, 24 గంటలూ వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

సామాజిక పింఛన్ల మంజూరులో జాప్యంపై పలువురు సభ్యులు ఆందోళన వ్యక్తంచేశారు. వితంతులకు కొత్తగా పింఛన్లు ఎందుకు మంజూరు చేయడం లేదన్న సభ్యుల ప్రశ్నకు డీఆర్‌డీఏ అధికారులు వివరణ ఇస్తూ.. ఉమ్మడి జిల్లాలో కొత్త పింఛన్లకు అర్హులతో జాబితాను తయారుచేసి ప్రభుత్వానికి పంపామన్నారు. ప్రభుత్వం మంజూరుచేసిన వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేస్తామన్నారు. పక్కా ఇళ్ల కోసం పలువురు పేదలు ఎదురుచూస్తున్నారని కొందరు సభ్యులు చెప్పగా.. ప్రస్తుతం నిర్వహిస్తున్న సర్వే పూర్తయిన తరువాత కొత్తగా లబ్ధిదారులను గుర్తిస్తామని గృహనిర్మాణ సంస్థ అధికారులు వెల్లడించారు. ఇప్పటికే ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లు డబ్బులను వెంటనే విడుదల చేయాలని చైర్‌పర్సన్ కోరారు. కె.కోటపాడు జడ్పీటీసీ సభ్యురాలు ఈర్లె అనురాధ మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల్లో డ్రాపౌట్స్ పెరుగుతున్నందున సంబంధిత శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశాల్లో జడ్పీ సీఈవో పి.నారాయణమూర్తి ఇతర అధికారులు పాల్గొన్నారు.



స్టాల్‌లో ఏర్పాటు చేసిన వస్త్ర సంచులు పరిశీలిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ప్లాస్టిక్ నిషేధంపై కఠినంగా ఉండాలి

- సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయిస్తే దుకాణాలను సీజ్ చేయండి
- 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర'లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ నిషేధం విషయంలో మునిసిపల్ అధికారులు కఠినంగా వ్యవహరించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశించారు. శనివారం 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ మినీస్టేడియంలో మునిసిపల్ అధికారులు ఏర్పాటు చేసిన పర్యావరణహిత స్టాళ్లను ఆయన ప్రారంభించారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్లాస్టిక్ నిషేధంపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మునిసిపాలిటీలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని పక్కాగా అమలు చేయాలని సూచించారు. హోల్‌సేల్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి, నిషేధిత ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తుంటే షాపులను సీజ్ చేయాలని ఆదేశించారు. ప్లాస్టిక్ నిషేధంపై ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ వస్త్ర సంచులు వాడాలని సూచించారు. గత ప్రభుత్వం పారిశుధ్యాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత నర్సీపట్నంలో 400 టన్నుల చెత్తను జిందాల్ విద్యుత్ తయారీ కేంద్రానికి తరలించామని అన్నారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించడానికి రూ.166 కోట్లతో పనులు చేపట్టామని చెప్పారు. టిడ్కో గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించిన వెంటనే లబ్ధిదారులకు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వీవీ రమణ, కమిషనర్ సురేంద్ర, చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి, కౌన్సిలర్లు చింతకాయల పద్మావతి, రాజేశ్, జనసేన ఇన్‌చార్జి సూర్యచంద్ర, మెప్మా పీడీ సరోజని, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



అచ్యుతాపురం మండలం ఎంజేపురంలో శనివారం నిర్వహించిన 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా డ్రైనేజీ కాలువను శుభ్రం చేస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్, ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

జీవనం భారమై, పిల్లలకు దూరమై..



అందరూ ఉండి అనాథలుగా వృద్ధులు

- ఆర్థిక, రోగ్యపరమైన ఇబ్బందులతో సతమతం
- గుప్పెడు మెతుకులు, ప్రేమ పూర్వక మాట కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి
- ఆస్తులు పంచుకుని, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు చేరుస్తున్న వైనం...
- విద్యావంతుల్లోనే అధికం
- పట్టించుకోని చాలామంది పిల్లలు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

నగర పరిధిలోని ఎంవీపీ కాలనీ వాసి (73) ఒకరు ప్రభుత్వ శాఖలో పనిచేసి పదవీ విరమణ చేశారు. రిటైర్‌మెంట్ సమయంలో వచ్చిన డబ్బును పిల్లలిద్దరికీ సమానంగా పంచారు. ఆ తరువాత ఆయన కొన్నాళ్లపాటు మరోచోట పనిచేశారు. పదేళ్ల కిందట ఆయన భార్య కన్నుమూశారు. ప్రస్తుతం ఒంటరిగా ఉంటున్నారు. ఈ మధ్య ఆరోగ్యం బాగుండడం లేదని నగరంలోనే నివాసం ఉంటున్న పిల్లలకు సమాచారం ఇస్తే బిజీగా ఉన్నామంటూ సమాధానం వచ్చింది. దీంతో స్నేహితుడి సహకారంతో ఆయన ఆస్పత్రిలో చేరాల్సి వచ్చింది.

గాజువాక ప్రాంత వాసి (ప్రస్తుతం 68 ఏళ్లు)కి ముగ్గురు పిల్లలు. ముగ్గురినీ బాగా చదివించారు. ఆస్తిపాస్తులు కూడా బాగానే ఇచ్చారు. వృద్ధాప్యంలో భార్యను కోల్పోయిన ఆయన్ను...పిల్లలు ఎవరూ చేరదీయలేదు. ఒంటరితనంతో ఇబ్బందులు పడలేక ఆయన బంధువుల సహాయంతో వృద్ధాశ్రమంలో చేరిపోయారు.

...ఇటీవల ఈ తరహా ఉదంతాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. బయటకు వస్తున్నవి కొన్ని మాత్రమే. రానివి ఎన్నో ఉంటున్నాయి. పిల్లల కోసం జీవితాలను త్యాగం చేసిన తమను చివరి దశలో వారు నిర్లక్ష్యం చేయడాన్ని తల్లిదండ్రులు తట్టు కోలేకపోతున్నారు. క్షణమొక యుగంలా గడుపుతూ తీవ్ర మానసిక వేదనను అనుభవిస్తున్నారు. పిల్లల ప్రైవసీకి ఇబ్బంది కలగకూడదన్న ఉద్దేశంతో ముందు నుంచీ తల్లిదండ్రులు దూరంగా ఉంటుంటారు. అదే వారి పాలిట శాపంగా మారుతోంది. వయసు పైబడి, అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడు తున్నా పిల్లలు పట్టించుకోవడం లేదు.

వృద్ధాశ్రమాలకు తాకిడి..

ఎవరూ లేని వారి కంటే అందరూ ఉండి కూడా అనాథలుగా మారుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. గతంలో వృద్ధాశ్రమాల్లో ఉండే వారి సంఖ్య తక్కువగా ఉండేది. ఇప్పుడు పెరుగుతోంది. ప్రేమ సమాజంతోపాటు జిల్లాలో అనేక సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమాల్లో వందలాది మంది ఉంటున్నారు. వారిలో ఎవరిని కదిలించినా... అందరూ ఉన్న అనాథలం తామంటూ కన్నీటి పర్యంతమయ్యేవారు ఎందరో ఉన్నారు. బిడ్డల కోసం రెక్కలు కష్టం చేసిన ఎంతోమంది...చివరి దశలో గుప్పెడు మెతుకులు కోసం, ప్రేమ పూర్వక పిలుపు కోసం ఆశగా ఎదురు చూడాల్సిన స్థితిలో ఉన్నారు.

విద్యావంతుల్లోనే అధికం

తల్లిదండ్రులను దూరం పెడుతున్న వారిలో విద్యావంతులు, ఉన్నత కుటుంబాలకు చెందిన వారే ఎక్కువగా ఉండడం గమనార్హం. వయసు పైబడిన తల్లిదండ్రులను చూసుకోవడం ఇబ్బందిగా భావించడమే కాదు. ..వారితో మాట్లాడేందుకు కూడా కొందరు ఇష్టపడడం లేదు. మద్దిలపాలెం ప్రాంతానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి ఒకరు గడిచిన రెండేళ్లుగా కుమార్తె ఇంట్లో ఉంటున్నారు. సమయానికి భోజనం పెట్టామా?, లేదా?..అన్నట్టు మాత్రమే కుటుంబ సభ్యులు ఉంటున్నారు. ప్రేమగా మాట్లాడే పరిస్థితి లేకపోవడంతో వారికి ఇబ్బందిగా ఉండ కూడదని భావించిన ఆయన ఇంట్లో చెప్పకుండానే కొద్దిరోజుల కిందట వృద్ధాశ్రమంలో చేరిపోయారు. ప్రేమ లేని చోట కడుపు నింపుకోవడానికి మాత్రమే ఎందుకు ఉండాలన్న ... మిగతా 8వ పేజీలో

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- 107 కేంద్రాలు, 22,042 మంది విద్యార్థులు
- భీమునిగుమ్మం హైస్కూల్లో కంట్రోల్ రూమ్
- సమస్యాత్మకంగా ఆరు పరీక్షా కేంద్రాలు
- డీఈవో గిడ్డి అప్పారావు నాయుడు

అనకాపల్లి/ నర్సీపట్నం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా విద్యా శాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు తెలిపారు. శనివారం ఆయన అనకాపల్లి భీమునిగుమ్మం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ అసిస్టెంట్ కమిషనర్ శ్రీధర్‌రెడ్డితో కలిసి పదో తరగతి పరీక్షల ఏర్పాట్ల గురించి 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధికి వివరించారు. పదో తరగతి పరీక్షలకు 107 కేంద్రాలను ఏర్పాటు చేశామని, విద్యార్థులు ఇబ్బంది పడకుండా అన్ని సదుపాయాలు కల్పించామని చెప్పారు. పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసేందుకు సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశామన్నారు. భీము నిగుమ్మం ఉన్నత పాఠశాలలో కంట్రోల్ రూమ్ నుంచి పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తామని తెలిపారు. గత ... మిగతా 8వ పేజీలో



అనకాపల్లిలోని పరీక్షల నిర్వహణ కంట్రోల్ రూమ్‌లో అసిస్టెంట్ కమిషనర్ శ్రీధర్ రెడ్డి, డీఈఓ అప్పారావునాయుడు



రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.11 (ఆదివారం సాయంత్రం)

సహర్ : 4.49 (సోమవారం ఉదయం)

స్వచ్ఛ గ్రామాలతో స్వర్ణాంధ్ర సాధ్యం



ఎంజేపురంలో ప్రమాణం చేస్తున్న ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజశేఖర్, ఎమ్మెల్యే విజయకుమార్, కలెక్టర్ విజయ కృష్ణన్

▸▸ వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్

అచ్యుతాపురం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ గ్రామాలతో స్వర్ణాంధ్ర సాధ్యం అవుతుందని వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ అన్నారు. మండలంలోని ఎంజేపురంలో శనివారం జరిగిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిరోధించాలన్నారు. అలాగే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ గ్రామాలపై ప్రమాణం చేయించారు. అనంతరం గ్రామంలో గల కాలువల్లో పూడికలు తీశారు. వీధుల్లో గల చెత్తను చీపుర్లతో ఊడ్చారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి పారిశుధ్యం మెరుగుకు తీసుకోవలసిన చర్యలు గురించి వివరించారు. తడి, పొడి చెత్తలను వేర్వేరుగా వేయాలంటూ టబ్‌లను పంపిణీ చేశారు. నార సంచుల్ని గృహిణులకు అందజేశారు. ప్లాస్టిక్‌ని నిరోధించాలంటూ గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. అనంతరం జెడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లి భోజనాన్ని రుచిచూసి అభినందించారు. రోజూ ఇలాగే భోజనాలు పెడుతున్నారా? లేక తాము వస్తున్నామని తెలిసి ఇలా వండారా? అని విద్యార్థులను అడిగారు. ప్రతి రోజు ఇదేవిధంగా భోజనాలు పెడుతున్నారని విద్యార్థులు చెప్పడంతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రానికి వెళ్లి వానపాములను విడిచిపెట్టారు. అలాగే కొంతమంది తమకు పెన్షన్లు రావడం లేదని, ఒక దివ్యాంగుడు తనకు పెంచిన పెన్షన్ రూ.15 వేలు రావడం లేదని అధికారుల దృష్టికి తీసుకురాగా.. పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి విద్యార్థులచే ఏబీసీడీలు చెప్పించారు. సేంద్రియ ఎరువుల స్టాల్‌ని సందర్శించారు. అనంతరం సెజ్‌లో గల ఏపీఐఐసీ కార్యాలయానికి వెళ్లి స్వచ్ఛంధ్ర- స్వర్ణాంధ్ర ప్రమాణాన్ని చేశారు. అక్కడ మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా ఇన్‌చార్జి అధికారి గిరీషా పీఎస్. జేసీ జాహ్నవి, ఆర్‌డీఓ ఆయీషా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



పాయకరావుపేటల ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్స్‌లో చెత్తను తొలగిస్తున్న టీడీపీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు



నక్కపల్లి మండలంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రపై ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం



రాంబిల్లి: వాడనర్సాపురంలో గ్రామస్థులతో కలిసి మొక్కలు నాటుతున్న ఎంపీడీవో జయమాధవి, అధికారులు

సందడిగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

పాయకరావుపేట/రూరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా ప్రతీ నెల మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో చెత్తను నాయకులు, అధికారులు, సిబ్బంది తొలగించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో చెత్తను టీడీపీ నాయకుడు గూటూరు శ్రీనివాసరావు, సచివాలయాల ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది తొలగించారు. అదేవిధంగా ఎంపీడీఓ ఎ.జయప్రకాశరావు, ఈవోపీఆర్డీ సీహెచ్.చంద్రశేఖర్ మండలంలోని అరట్లకోట, మంగవరం తదితర గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి, ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

నక్కపల్లిలో..

మండలంలోని అన్ని గ్రామాలు,పాఠశాలల్లో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం ఘనంగా జరిగింది. నక్కపల్లి ఆస్పత్రి, మండల పరిషత్ కార్యాలయాల్లో ఎంపీడీవో సీతారామరాజు, తహసీల్దార్ నర్సింహమూర్తి, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శిరీషా ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. వేంపాడు ఆయుష్ ఆస్పత్రి వద్ద డాక్టర్ రఘు ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ,ర్యాలీ నిర్వహించారు. చినదొడ్డిగల్లులో హైస్కూల్ హెచ్ఎం బి. కవిత నేతృత్వంలో విద్యార్థులతో కలిపి అవగాహనా ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో రవీంద్రనాథ్ ఠాగూర్ ఆంగ్ల క్లబ్ వ్యవస్థాపకుడు వై.వెంకట రమణ, సర్పంచ్ బి. చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా చెత్త తొలగింపు.. పాల్గొన్న నాయకులు, అధికారులు

రాంబిల్లిలో..

మండలంలోని మత్స్యకార గ్రామమైన వాడనర్సాపురంలో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో వీధులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జయమాధవి మాట్లాడుతూ గ్రామాలను ఆరోగ్యవంతంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ బీవీఎస్. రాజు, వెలుగు ఏపీఎం పద్మ, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎలమంచిలిలో..

స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మునిసిపల్ అధికారులు, మెప్మా, సచివాలయ, మండల పరిషత్, వెలుగు, తదితర శాఖల అధికారులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. మునిసిపల్ కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకూ ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మునిసిపల్ రీజనల్ డైరెక్టరు రవీంద్ర, కమిషనర్ ప్రసాదరాజు, చైర్‌పర్సన్ రమాకుమారి పాల్గొన్నారు. అదేవిధంగా ఎంపీడీఓ కేఎస్ కొండలరావు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల్లోను, లైనుకొత్తూరులో వెలుగు ఏపీఎం రాణి ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు.

ఎస్.రాయవరంలో..

మండలంలోని పలు గ్రామాల్లో శనివారం మండల అధికారులు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను నిర్వహించారు. కొత్తపోలవరంలో చేపట్టిన కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, తహసీల్దార్ రమేష్‌బాబు, టీడీపీ మండల అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, మాజీ అధ్యక్షుడు ఎన్. వెంకటరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామంలో మానవహారం చేపట్టి అవగాహన కల్పించారు. అనంతరం మొక్కలు నాటారు. ఎస్.రాయవరంలో వెలుగు ఏపీఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. తిమ్మాపురంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు కర్రి సత్యనారాయణ ఆధ్వర్యంలో అధికారులు అవగాహన కల్పించారు.

కోటవురట్లలో..

స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కోటవురట్ల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది శ్రమదానం నిర్వహించారు. తహసీల్ధార్ తిరుమల బాబు ఆధ్వర్యంలో సిబ్బంది రెవెన్యూ కార్యాలయం ప్రాంగణంలో చెత్తచెదారం తొలగించారు. స్థానిక మండలపరిషత్ ప్రాంగణంలో ఈవోపీఆర్‌డీ రఘు, ఎస్‌టీవో రామరావు ఆధ్వర్యంలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. కైలాసపట్నం సచివాలయ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.



ఎలమంచిలిలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



ఎస్.రాయవరం: కొత్తపోలవరంలో మొక్క నాటుతున్న టీడీపీ నాయకులు



కోటవురట్ల: కైలాసపట్నంలో ర్యాలీచేస్తున్న సచివాలయ సిబ్బంది

'పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలి'

అచ్యుతాపురం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్మికుల సమశ్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రొంగలి రాము కోరారు. శనివారం సర్వాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంజేపురం వచ్చిన కలెక్టర్ విజయ కృష్ణన్‌కి ఆయన వినతిపత్రాన్నిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 ఏళ్లుగా పని చేస్తున్న పంచాయతీ కార్మికులకు జీతం చాలా తక్కువగా ఉందన్నారు. వీరికి బూట్లు, గ్లౌజులు, మాస్కులు, నూనె. సబ్బులతోపాటు నాణ్యమైన పనిముట్లు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కె.సోమునాయుడు, ఆడారి నాగేశ్వరరావు, నాగమణి, శ్రీరాములు పాల్గొన్నారు.

'లోవపాలెంలో తాగునీటి సౌకర్యం కల్పించాలి'

రాంబిల్లి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జడ్ చింతువా పంచాయతీ లోవపాలెంలో శనివారం సీపీఎం నాయకులు ప్రజా చైతన్యయాత్రను నిర్వహించి, గ్రామంలోని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి జి.దేముడు నాయుడు మాట్లాడుతూ లోవపాలెంలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో సీపీఎం నేతలు ఎస్.నారాయణరావు, ఎరిపిల్లి రాము, మహిళలు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు

ఎలమంచిలి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం పరీక్షలు శనివారంతో ప్రశాంతంగా ముగిశాయి. ఎలమంచిలిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, కొక్కిరాపల్లి బాలికల గురుకుల పాఠశాల్లో పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

'టీడీపీ హయాంలో బీసీలకు పెద్దపీట'

కోటవురట్ల, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో బీసీలకు పెద్దపీట వేసిందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జానకి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం తన స్వగృహంలో జరిగిన టీడీపీ మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మండలానికి 67 యూనిట్లు మంజూరు చేయనున్నారన్నారు. గ్రామాల్లో జనసేన, టీడీపీ, బీజేపీ నేతలు, కార్యకర్తలు సమన్వయంతో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. సమావేశంలో టీడీపీ జిల్లా ప్రధానకార్యదర్శి లాలం కాశీనాయుడు, నాయకులు వేచలపు జనార్ధన్, పెట్ల లింగంనాయుడు, ఎంపీటీసీ సభ్యులు పీవీ సూర్యారావు, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారంపై దృష్టిసారించాలి'

కోటవురట్ల, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి మండల స్థాయి అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మండల ప్రత్యేకాధికారి జి. శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన మండల లెవెల్ కోర్ కమిటీ సమావే శంలో ఆయన మాట్లాడుతూ.. భూ వివాదాలు, ఇంటి సరిహద్దు సమస్యలు వంటి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కారించేందుకు కృషి చేయాలన్నారు. సమస్యలు అధికారుల దృష్టికి రాగా ఇరువర్గాల వారికి కౌనెల్సింగ్ నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ తిరుమలబాబు, ఎంపీడీవో కాశీవిశ్వనాథం, ఎస్.రమేష్ పాల్గొన్నారు.

మోడల్ టెస్టు విజేతలకు బహుమతుల ప్రదానం

ఎస్.రాయవరం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మాపురం కేజీబీవీ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజ్ఞ వికాస పరీక్షల్లో రాణించిన విజేతలకు శనివారం స్థానిక సీఐ రామకృష్ణ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మోడల్ టెస్టు వంటి పరీక్షలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. రమణ పాల్గొన్నారు.

ఎస్.రాయవరం ఎంపీపీ పదవికి లోవలక్ష్మి రాజీనామా

▸▸ వైస్ ఎంపీపీ-2 అప్పలరాజుకు బాధ్యతలు



కోన లోవలక్ష్మి

ఎస్.రాయవరం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ అధ్యక్షురాలు కోన లోవలక్ష్మి తన పదవికి రాజీనామా చేసినట్టు ఇన్‌చార్జి ఎంపీడీవో సత్యనారాయణ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీపీ లోవలక్ష్మి వ్యక్తిగత కారణాల రీత్యా తన పదవికి ఈనెల 3వ తేదీన రాజీనామా చేశారన్నారు. రాజీనామా పత్రాన్ని విశాఖపట్నం జడ్పీ సీఈవోకి అందజేశారన్నా రు. నూతన ఎంపీపీను ఎన్నుకొనే వరకు వైస్ ఎంపీపీ-2గా ఉన్న చోడిపల్లి అప్పలరాజును ఎంపీపీగా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశార న్నారు. శనివారం ఉత్తర్వులను అప్పలరాజుకు అందజేసినట్టు ఎంపీడీవో తెలిపారు.

ఇదిఇలా ఉండగా తొలుత ఎంపీపీగా ఉన్న బొలిశెట్టి శారదాకుమారి అప్పట్లో నెలకొన్న పలు కారణాలతో తన పదవికి రాజీనామా చేశారు. అలాగే 2023 ఫిబ్రవరిలో వైస్ ఎంపీపీ-1గా ఉన్న కోన లోవలక్ష్మి ఎంపీపీగా ఎన్నికయ్యారు. ఎంపీపీ పీఠం కోసం వైసీపీ మండల అధ్యక్షుడు, ప్రస్తుతం వైస్ ఎంపీపీ-1 గా ఉన్న బొలిశెట్టి గోవిందరావు తన ప్రయత్నాలు చేస్తున్నారు. తాను ఎంపీపీ కావడం కోసమే కోన లోవలక్ష్మితో రాజీనామా చేయించారనే ప్రచారం సాగుతోంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో తన సతీమణి బొలిశెట్టి శారదాకుమారితోపాటు గోవిందరావు కూడా ఎంపీటీసీ సభ్యులుగా గెలుపొందారు. అప్పట్లో వైసీపీకి ఎక్కువ స్థానాలు రావడంతో ఎంపీపీ పదవి బీసీ మహిళలకు కేటాయించడంతో గోవిందరావు సతీమణి శారదాకుమారి ఎంపీపీ అయ్యారు. తరువాత కొన్ని కారణాలతో శారదాకుమారితో ఎంపీపీ పదవికి రాజీనామా చేయించారు. దాంతో ఖాళీ అయిన ఎంపీపీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో వైస్ ఎంపీపీగా-1గా ఉన్న బీసీ మహిళ కోన లోవలక్ష్మి ఎంపీపీ అయ్యారు. గోవిందరావు వైస్ ఎంపీపీ-1గా ఎన్నికయ్యారు. అయితే ఎంపీపీ పదవిని చేపట్టడం కోసం గోవిందరావు ప్రస్తుతం ఎంపీపీగా ఉన్న లోవలక్ష్మితో రాజీనామా చేయించారని ప్రచారం సాగుతోంది.ఎంపీపీ పదవి అధిష్ఠించేందుకు గోవిందరావు ప్రయత్నాలు చేస్తున్నారని పలువురు ఎంపీటీసీ సభ్యులు, నాయకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

▸▸ ఎంపీపీ శిరీషా, జడ్‌పీటీసీ సభ్యుడు నాగరాజు

రాంబిల్లి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీపీ జి.శిరీషా, జడ్‌పీటీసీ సభ్యులు డి.నాగరాజు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. తొలుత ఎంపీడీవో జయమాధవి గత మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు అడిగిన పలు అంశాలకు సంబంధించి శాఖలవారీగా సమాధానాలను తెలియజేశారు. అనంతరం శాఖా పరంగా అధికారులు గ్రామాల్లో చేసిన, చేస్తున్న పనుల వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ మండల సమావేశానికి అధికారులు హాజరుకాకుంటే ఎవరికి సమాధానం చెప్పుకోవాలని ప్రశ్నించారు. ఉన్న అధికారులు కూడా సరైన సమాధానాలు చెప్పడం లేదన్నారు. తమ గ్రామాల రోడ్లు మరింత అధ్వానంగా ఉన్నాయని రాజుకోడూరు ఎంపీటీసీ సభ్యుడు పి.వెంకటరావు, కృష్ణంపాలెం సర్పంచ్ పి.సత్తిబాబు ప్రశ్నించారు. అలాగే పలువురు సభ్యులు పంచాయతీల వారీగా సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎంపీపీ శిరీషా, జడ్‌పీటీసీ సభ్యులు నాగరాజు మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులను సభ్యులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో వైస్ ఎంపీపీలు కె.లక్ష్మి, కె.నర్సింగరావు, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

కార్యకర్తల గుండె చప్పుడు టీడీపీ : ప్రగడ

అచ్యుతాపురం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): కార్యకర్తల గుండె చప్పుడు తెలుగుదేశం పార్టీ అని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఇక్కడ మునగపాక మండల టీడీపీ శ్రేణులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక ప్రణాళిక మేరకు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. ఆయనకు కార్యకర్తలంతా అండగా నిలవాలన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. అలాగే గ్రామాల్లో త్వరలో బూత్ కమిటీలు ఏర్పాటుచేస్తామన్నారు. త్వరలో నామినేటెడ్ పదవుల భర్తీ జరగనుందని, కష్టపడిన ప్రతి కార్యకర్తలకు పదవులు వస్తాయన్నారు. ప్రతి 60 మంది ఓటర్లకు ఒక సాధికార సభ్యుడిని నియమిస్తామన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ లాలం భవానీ భాస్కర్, టీడీపీ నాయకులు కర్రి సాయికృష్ణ, రాజాన రమేష్ కుమార్, ఆడారి మంజు, భీమరశెట్టి శ్రీనివాసరావు, దొడ్డి శ్రీనివాసరావు, కొలుకులూరి విజయ రామరాజు, దాడి మునిలినాయుడు, ఆడారి జానకి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రగడ నాగేశ్వరరావు

ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలి

▸▸ మునిసిపల్ రీజనల్ డైరెక్టర్ రవీంద్ర



సమావేశంలో మాట్లాడుతున్న మునిసిపల్ ఆర్‌డీ రవీంద్ర

ఎలమంచిలి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ప్రజారోగ్యానికి హానికరమైన ప్లాస్టిక్ నిషేధాన్ని పూర్తి అమలు చేసే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని మునిసిపల్ రీజనల్ డైరెక్టర్ రవీంద్ర కోరారు. శనివారం పట్టణంలోని మెప్మా కార్యాలయంలో డ్వాక్రా మహిళలకు నిషేధిత ప్లాస్టిక్, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. డ్వాక్రా మహిళలు ప్లాస్టిక్ వినియోగించకుండా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. మునిసిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగానికి అందరూ దూరంగా ఉండాలన్నారు.కార్యక్రమంలో కమిషనర్ ప్రసాదరాజు, మెప్మా సీఎంఎం. పద్మావతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బీబీ పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ పంపిణీ



విద్యార్థినికి పరీక్ష మెటీరియల్ అందజేస్తున్న చిట్టిబాబు

పాయకరావుపేట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం పరీక్షల మెటీరియల్ పంపిణీ చేశారు. హెచ్ఎం భవానీ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు విద్యార్థులకు పరీక్ష అట్ట, కాంపస్ బాక్స్, పెన్, పెన్సిల్ తదితర కిట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ బాలేపల్లి చినబాబు, అధ్యక్షుడు టెక్కలి వెంకట రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేహెచ్.వాడ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 200 మంది టెన్త్ విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ అందజేశామన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు పి. శ్రీను, నాయకులు జూరెడ్డి ప్రసాద్, పల్లా విలియంకేరి, స్వచ్ఛంద సంస్థ సభ్యులు కంభంపాటి రమణ, రాయి రమేశ్, వైవీఎస్.ప్రసాద్, వెలుగుల అర్జునరావు పాల్గొన్నారు.

వెటర్నరీ అధికారుల అసోసియేషన్ చైర్మన్‌గా కోదండరావు



అచ్యుతాపురం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఏపీ జూనియర్ వెటర్నరీ ఆఫీసర్స్, వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడి విశాఖ జిల్లా చైర్మన్‌గా పూడిమడకకు చెందిన దోని కోదండరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రస్తుతం కోదండరావు తిమ్మరాజుపేట గ్రామీణ పశువైద్యకేంద్రంలో జూనియర్ వెటర్నరీ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. విశాఖ హనుమంతవాకలో గల ఏపీవీఎన్‌జీవీఎఫ్ కార్యాలయంలో శనివారం జరిగిన సర్వ సభ్య సమావేశంలో కోదండరావుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈయన ఎంపిక పట్ల పలువును హర్షం వ్యక్తంచేశారు.

బ్రాండిక్స్‌ను అధిస్తాన్‌గా ఎందుకు మార్చారో చెప్పాలి

▸▸ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రాము డిమాండ్

అచ్యుతాపురం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): బ్రాండిక్స్ పేరుని అధిస్తాన్ గా ఎందుకు మార్చారో యాజమాన్యం బహిర్గతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రొంగలి రాము డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బ్రాండిక్స్ పేరుతో ఎకరానికి రూపాయికి లీజుకు తీసుకున్నారన్నారు. దీనికి తోడు కనీస వేతనాలు ఇవ్వకపోవడంతోపాటు కార్మిక చట్టాలు అమలు చేయడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో పేరును ఎందుకు మార్చారో యాజమాన్యం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. బ్రాండిక్స్‌లో మిగుల భూమిని రైతులకు తిరిగి ఇవ్వాలన్నారు.

నేత్రపర్వంగా సీతారామలక్ష్మణ విగ్రహ ప్రతిష్ఠ



కల్యాణం నిర్వహించిన అర్చకులు

మునగపాక, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక దళితవాడలో శనివారం సీతారామలక్ష్మణ సమేత అంజనేయ, షిర్డీసాయినాథ్ విగ్రహాల ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్వామివారిని వేలాదిగా మంది భక్తులు దర్శించుకొని పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే యూవీ.రమణమూర్తిరాజు(కన్నబాబు), వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్, పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నవారిలో ఉన్నారు. ప్రసాద్, సుభాషిణి దంపతులు విరాళంతో సమకూర్చిన ఉత్సవ విగ్రహాలకు ప్రధాన అర్చకుడు కోటేశ్వరశర్మ సారథ్యంలో కల్యాణోత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు.

విశాఖ డెయిరీ చైర్మన్‌కు సన్మానం



ఆడారి ఆనంద్‌ను ఘనంగా సత్కరిస్తున్న బీజేపీ నేత ఈశ్వరరావు

ఎలమంచిలి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో సీతారాముల ఆలయాన్ని పునఃనిర్మించిన విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌ను బీజేపీ నాయకుడు పప్పు ఈశ్వరరావు శనివారం సత్కరించారు. తులసీనగర్‌లోని ఆనంద్ స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో చైర్‌పర్సన్ రమాకుమారి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఆడారి శ్రీధర్, ఆడారి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పారిపల్లెమ్మ పండగ పోస్టర్‌ను ఆవిష్కరణ

మునగపాక, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలో వాడ్రాపల్లిలో ఈనెల 18వ తేదీన జరగనున్న పారిపల్లెమ్మ అమ్మవారి పండగ పోస్టర్‌ను రోడ్లు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ఆవిష్కరించారు. శనివారం అచ్యుతాపురంలో జరిగిన కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ లాలం భవానీ, మాజీఎంపీపీ ఆడారి మంజు, టీడీపీ మండల అధ్యక్షుడు దొడ్డి శ్రీను, తెలుగురైతు జిల్లా కార్యదర్శి మళ్ల వరహా నర్సింగరావు పాల్గొన్నారు.

సారా నియంత్రకు సహకరించాలి : సీఐ

పాయకరావుపేట రూరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాన్ని సారా రహితంగా తయారు చేసేందుకు ప్రభుత్వం ప్రారంభించిన నవోదయం 2.0 కార్యక్రమానికి అందరు సహకరించాలని పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సీఐ జి.శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండలంలోని గజపతినగరం, రాజానగరం, కుమారపురం గ్రామాల్లో ఆయన సారా సేవించడం వలన కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా గణపతి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న నేతలు

పాయకరావుపేట రూరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మాసాహెబ్‌పేటలో వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన శనివారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన వేద పండితులు, అర్చకులు ఆలయంలో స్వామివారికి విశిష్టపూజ, గర్తన్యాసం, బీజన్యాసం, యంత్రప్రతిష్ఠ, కళా అవాహనాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠ, తదితర క్రతువులు నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు పి. చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పి. శ్రీను, నాయకులు కె. వెంకటేశ్వరరావు, జె.ప్రసాద్, పల్లా విలియంకేరి, నాగవెంకటరమణ, వి. అప్పారావు, జనసేన నాయకులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.


డయాలసిస్ సెంటర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

డయాలసిస్ కేంద్రం ప్రారంభోత్సవం

కొత్తూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి ఎన్టీఆర్ ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశీలించి మాట్లాడారు. కిడ్నీ రోగుల బాధలు అర్థం చేసుకొని పబ్లిక్, ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానంలో రహి కేర్ సంస్థ ద్వారా డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఏరియా ఆసుపత్రి సామర్థ్యం మరింత పెంపొందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. త్వరలోనే కేంద్ర ప్రభుత్వం నిధులతో క్రిటికల్ కేర్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో చెప్పిన విధంగా ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లు కూడా ఏర్పాటు చేసి రోగులకు ఆర్థిక భారం పడకుండా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటిండెంట్ శ్రీనివాసరావు, సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

శతశాతం ఉద్యోగాలు రావడం అభినందనీయం

అనకాపల్లి రూరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేబాకలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం ఉద్యోగ విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పాల్గొని ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. స్థానిక కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు శతశాతం ఉద్యోగాలు రావడం శుభపరిణామమన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

పాఠశాల భవనాలు ప్రారంభం


పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి రూరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అక్కిరెడ్డి పాలెం, తారకరామకాలనీలో రూ.1.52 కోట్లతో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాలను రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, సర్పంచ్ సాలాపు శాంతి, టీడీపీ నాయకులు సాలాపు సూరి అప్పారావు, అక్కిరెడ్డి రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

బెల్లం మార్కెట్ యార్డును సందర్శించిన రాష్ట్ర కమిషనర్


కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

కొత్తూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి బెల్లం మార్కెట్ యార్డును రాష్ట్ర మార్కెటింగ్ కమిషనర్ ఎం.విజయసునీత శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్‌లో సదుపాయాలు, సమస్యలను అక్కడ ఉన్న కొలగార్లు, కలాసీలను అడిగి తెలుసుకున్నారు. గతంలో ఏడాది పొడవునా చేతి నిండా పని ఉండేదని, ప్రస్తుతం బెల్లం దిగుబడులు లేక ఉపాధి లేదని కమిషనర్ ఎదుట వారు వాపోయారు. జీడిపిక్కలు, చింతపండు, ఎఫ్‌సీఐ గోదాములు తీసుకువస్తే తమకు జవనోపాధి కలుగుతుందని వారు తెలిపారు. దీనికి కమిషనర్ స్పందించి కొలగార్లు, కలాసీలు ఇచ్చిన అభ్యర్థనలు ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. అలాగే ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద స్పందించి తమకు ఉపాధి కల్పించాలని వారంతా కోరారు.

నూకాంబిక హుండీ ఆదాయం రూ.44.65 లక్షలు


హుండీ ఆదాయం లెక్కిస్తున్న దేవదాయ శాఖ సిబ్బంది

అనకాపల్లి టౌన్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక నూకాంబిక అమ్మవారి ఆలయంలో హుండీ ఆదాయాన్ని శనివారం లెక్కించారు. 138 రోజులకు భక్తుల ముడుపులు, కానుకల రూపంలో ఆలయానికి రూ.44 లక్షల 65 వేల 787 ఆదాయం లభించింది. బంగారం 20.500 మిల్లీగ్రాములు, వెండి ఒక కిలో 925 గ్రాములు లభించిందని ఆలయ ఈవో వెంపలి రాంబాబు తెలిపారు. ఈవో, దేవదాయ శాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ సుధారాణి, దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వసంతకుమార్ పర్యవేక్షణలో లెక్కింపు నిర్వహించారు. ఆలయ అర్చకులు, శ్రీవారి సేవా సభ్యులు, పోలీసులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ఆందోళన

అనకాపల్లి టౌన్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఆప్కాస్ రద్దు ఆలోచన విరమించుకోవాలని, పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ గ్రేటర్ విశాఖ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు శనివారం జోనల్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. జనాభాకు అనుగుణంగా పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.శంకరరావు మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామన్న హామీతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, ఆప్కాస్ విధానాన్ని రద్దు చేసి థర్డ్ పార్టీ కాంట్రాక్టర్‌కి ఇవ్వాలని యోచించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షుడు గంటా శ్రీరామ్, నాయకులు యర్రంశెట్టి శివకుమార్, నిమ్మకాయల అజయ్, మంగళగిరి సంతోశ్, బొమ్మాల రాము పాల్గొన్నారు.

ఇరువాడలో చోరీ

▸▸ రెండున్నర తులాల బంగారు నగలు అపహరణ

సబ్బవరం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఇరువాడ ఎస్సీ కాలనీలో శుక్రవారం రాత్రి ఒక ఇంటిలో రెండున్నర తులాల బంగారం, రూ.80 వేలు నగదు గుర్తు తెలియని వ్యక్తుల అపహరించుకుపోయారు. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కాలనీకి చెందిన గొటివాడ దేవుడమ్మ తన కుమార్తె నివాసం ఉంటున్నారు. అదే కాలనీలో నివాసం ఉంటున్న కుమారుడు ఆటోడ్రైవర్ శుక్రవారం బాడుగ నిమిత్తం విజయనగరం వెళ్లడంతో కోడలకు తోడుగా ఉండేందుకు కుమార్తెతో కలిసి దేవుడమ్మ కుమారుడు ఇంటికి వెళ్లారు. శనివారం తెల్లవారుజామున 6.30 గంటలకు ఇంటి వెళ్లి చూడగా తాళం పగలు కొట్టి ఉంది. దీంతో ఆందోళనగా ఇంటిలోపలకు వెళ్లి చూడగా బీరువాలో ఉన్న రూ.80 వేలు నగదు, రెండున్నర నుంచి మూడు తులాల బంగారం (మూడు జతల చెవ్వి దుద్దులు, ఒక చైను, ఒక ఉంగరం) కనిపించలేదు. దేవుడమ్మ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంఘటనా స్థలాన్ని ఎస్ఐ సింహాచలం, సిబ్బంది వెళ్లి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సింహాచలం తెలిపారు.

ఈ రోడ్డుపై ప్రయాణం.. ఒళ్లు హూనం!

దారుణంగా మెట్టపాలెం-పాతరాజన్నపాలెం రహదారి

గ్రామీణ ప్రజలు, వాహన చోదకుల పడరాని పాట్లు

మెట్టపాలెం-పాతరాజన్నపాలెం రోడ్డు అధ్వానంగా తయారైంది. రహదారి పొడవునా పెద్ద పెద్ద గుంతలు పడడంతో ప్రయాణం ప్రమాదకరంగా పరిణమించింది. దీనికి తోడు దెబ్బతిన్న రహదారిపై రాళ్లు తేలిపోవడంతో నడవలేని పరిస్థితి నెలకొంది. ఫలితంగా గ్రామీణ ప్రజలు, వాహన చోదకులు ప్రత్యక్ష నరకం చవిచూడాల్సి వస్తోంది.


పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి, రాళ్లు తేలిపోయి దారుణంగా తయారైన మెట్టపాలెం-పాతరాజన్న పాలెం రహదారి

పరవాడ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలో నాయుడుపాలెం పంచాయతీ పరిధిలోని ఈ రహదారి వైసీపీ ప్రభుత్వ హయాంలో కనీసం మరమ్మతులు కూడా చేపట్టలేదు. వర్షాల సమయంలో రోడ్డుపై ఉన్న గోతుల్లో నీరు చేరడంతో ఎక్కడ అడుగు వేస్తే ఏం ప్రమాదం ముంచుకొస్తుందోనన్న భయం గ్రామీణ ప్రజలను వెంటాడుతోంది. ద్విచక్ర వాహనదారుల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. రహదారిపై ఏర్పడిన గుంతల కారణంగా తరచూ వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని గగ్గోలు పెడుతున్నారు. అలాగే పండించిన కూరగాయలను ఆటోలు, ద్విచక్ర వాహనాలపై తీసుకొచ్చే క్రమంలో గుంతలు కారణంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇదిలా ఉండగా చీకటి పడితే ఈ రహదారి మీదుగా ప్రయాణించడం నరకాన్ని తలపిస్తోందని రైతులు, వాహన చోదకులు చెబుతున్నారు. పెద్ద గుంతలు, పైకి తేలి ఉన్న రాళ్ల కారణంగా నడిచి వెళ్లడం కూడా కష్టతరమవుతున్నదని వాపోయారు. ఇబ్బందులు పడుతూనే రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఇక్కడ నెలకొంది. కూటమి ప్రభుత్వమైనా స్పందించి ఈ రహదారికి తక్షణమే మరమ్మతు పనులు చేపట్టేలా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామీణ ప్రజలు, రైతులు, వాహన చోదకులు వేడుకుంటున్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

▸▸ డీఆర్వో సత్యనారాయణరావు

▸▸ విజయవంతంగా 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'

అనకాపల్లి కలెక్టరేట్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని డీఆర్వో సత్యనారాయణరావు పేర్కొన్నారు. జిల్లాలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కలెక్టరేట్ ఆవరణలో సిబ్బందితో కలిసి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాము నివసిస్తున్న, పనిచేస్తున్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి బీవీ రాణి, సూపరింటెండెంట్ ఎస్‌వీఎస్.నాయుడు తదితరులు పాల్గొన్నారు.


ఎన్టీఆర్ వైద్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యులు, సిబ్బంది

కలెక్టరేట్ ఆవరణలో మొక్కలను పెంచుతున్న డీఆర్వో సత్యనారాయణరావు, సిబ్బంది



సబ్బవరం హైస్కూల్లో చెత్త ఊడుస్తున్న డీఈవో అప్పారావునాయుడు

ఎన్టీఆర్ వైద్యాలయంలో...

అనకాపల్లి టౌన్: ఎన్టీఆర్ వైద్యాలయంలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం వైద్యులు, సిబ్బంది స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రపై ప్రతిజ్ఞ చేశారు. అలాగే జీవీఎంసీ జోనల్ కమిషనర్ బీవీ రమణ ఆధ్వర్యంలో పలు వార్డుల్లో పరిశుభ్రతకు చర్యలు చేపట్టారు. నెహ్రూచౌక్ జంక్షన్‌లో దాడి వీరునాయుడు కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్ పూల కుండీలను ఏర్పాటు చేసి పచ్చదనానికి చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోరిబిల్లి రమేశ్, వైస్ ప్రిన్సిపాల్ దయామాధురి పాల్గొన్నారు.

సబ్బవరం ప్రభుత్వ హైస్కూల్‌లో...

సబ్బవరం: స్థానిక ప్రభుత్వ హైస్కూల్లో డీఈవో జి.అప్పారావు నాయుడు విద్యార్థులతో కలిసి స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్రకు కట్టుబడి ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రత-పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. అలాగే పలు కార్యాలయాలు, గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. తహసీల్దార్ బి.చిన్నికృష్ణ, ఎంపీడీవో పి.పద్మజ, ఎంఈవో రవీంద్రబాబు, హెచ్ఎం తిరుపతిరావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కశింకోటలో...

కశింకోట: మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణాన్ని మండల ప్రత్యేకాధికారి సుభాషిణి ఆధ్వర్యంలో పరిశుభ్రం చేశారు. అలాగే తాళ్లపాలెం, చింతలపాలెం, జెడ్ తుని సచివాలయాలను ప్రత్యేకాధికారి సందర్శించి స్వచ్ఛాంధ్ర కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. పురవీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వీవీ.రవికుమార్, ఈవోపీఆర్డీ వెంకటలక్ష్మి, ఏపీవో శ్రీనివాసరావు, కార్యదర్శి సత్యారావు పాల్గొన్నారు. అలాగే బయ్యవరం గ్రామంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎస్.కె.బాబర్ ఆధ్వర్యంలో పరిశుభ్రం కార్యక్రమం చేపట్టారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మొక్కలు నాటారు.

పరవాడలో...

పరవాడ: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పీహెచ్‌సీల వద్ద స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. వాడచీపురుపల్లిలో ప్రత్యేకాధికారి వై.శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత అంగన్‌వాడీలు, సచివాలయ సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత గురించి నినాదాల ద్వారా వివరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.ధర్మారావు, మాజీ ఎంపీపీ ఎం.అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి అచ్యుతరావు, సర్పంచ్ ఎస్.లక్ష్మి, పాల్గొన్నారు. వాడచీపురుపల్లి పీహెచ్‌సీ వద్ద వైద్యాధికారి కనకఅప్పారావు పర్యవేక్షణలో పరసరాలను పరిశుభ్రం చేశారు.

నేటి నుంచి పరదేశిమాంబ జాతర



పరవాడ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని భరణికం గ్రామ ప్రజల ఆరాధ్య దైవం పరదేశిమాంబ అమ్మవారి పండగను ఆది నుంచి నిర్వహించనున్నారు. ఈ మేరకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. గ్రామంలో విద్యుత్ దీపాలంకరణ చేపట్టారు. ప్రధాన కూడళ్లలో భారీ హోర్డింగ్‌లను ఏర్పాటు చేశారు. బంధువుల రాకతో గ్రామంలో ఉత్సవ శోభ సంతరించుకుంది. జాతరను పురస్కరించుకొని అమ్మవారి ఆలయాన్ని శోభాయానుమానంగా తీర్చిదిద్దారు. మంగళవారం జరిగే అనుపు మహోత్సవం సందర్భంగా ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం భారికేడ్లను ఏర్పాటు చేస్తున్నారు. మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి అమ్మవారి దర్శనాలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు వెల్లడించారు. మూడు రోజులూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరవాడ పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల దీక్షలు

అనకాపల్లి టౌన్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): వివిధ సమస్యలపై ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదుట ఎన్ఎంయూఏ కార్మికులు చేపడుతున్న దీక్షలు శనివారానికి 15వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో సీహెచ్.ఆర్.లక్ష్మి, బీఎస్.లక్ష్మి, డీఎం.బాయ్, డీఎస్.లక్ష్మి పాల్గొన్నారు. 1/2019 సర్క్యులర్‌ను అమలు చేయాలని, వన్ మ్యాన్ సర్వీస్‌లను ఇతర డిపోల మాదిరిగా ఆల్ట్రా డీలక్స్ సర్వీస్ వరకు మాత్రమే పంపాలని, సస్పెన్షన్ చేసిన డ్రైవర్, కండక్టర్‌లను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని అసోసియేషన్ ప్రతినిధులు కేఎస్‌వీ.రమేశ్, జి.శంకరరావు, పి.సుధాకర్ డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో వీఆర్వోకు గాయాలు

పరవాడ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఎలమంచిలి-గాజువాక ప్రధాన రహదారిలోని చింతల గొర్లివానిపాలెం సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వీఆర్వో తీవ్ర గాయాలు తగిలాయి. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కన్నూరు వీఆర్వో పి.వెంకటేశ్వరరావు శనివారం గాజువాక నుంచి ద్విచక్ర వాహనంపై పరవాడకు వస్తున్నారు. చింతల గొర్లివానిపాలెం వద్దకు వచ్చేసరికి గ్రామంలో నుంచి ద్విచక్ర వాహనంపై ఓ వ్యక్తి ప్రధాన రహదారిపై సడన్‌గా రావడంతో, వీఆర్వో అతన్ని తప్పించబోయే అదుపుతప్పి బోల్తా పడ్డారు. దీంతో గాయపడ్డ అతన్ని స్థానికులు విశాఖలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

పది మద్యం సీసాలు స్వాధీనం

అనకాపల్లి టౌన్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని బీఆర్టీ కాలనీకి సమీపాన శనివారం ఓ వ్యక్తి నుంచి పది మద్యం క్వార్టర్ సీసాలను స్వాధీనం చేసుకున్నట్టు పట్టణ ఎస్ఐ ఎ.వెంకటేశ్వరరావు తెలిపారు. సత్యనారాయణపురం కాలనీకి చెందిన అడ్లబోయిన శ్రీను ఇంటికి మద్యం సీసాలు తీసుకెళ్తుండగా, అనుమానం వచ్చి తనిఖీ చేయగా పది సీసాలు లభ్యమయ్యాయని చెప్పారు. వాటిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

ఏపీ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

అనకాపల్లి రూరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): అచ్యుతాపురంలో బాలికలు, నర్సీపట్నం మండలం పెదబొడ్డేపల్లిలో బాలురు ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా కో-ఆర్డినేటర్ వి.వి.రాజేంద్ర ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పాఠశాలల్లో ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది తరగతుల్లో చేరడానికి ఈ నెల 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆన్‌లైన్ విధానంలో హెచ్‌టీటీపీఎస్://ఏపీఆర్ఎస్.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఐఎన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 25వ తేదీన పరీక్ష నిర్వహిస్తామన్నారు.

వివాదాస్పద భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

▸▸ మండల ప్రత్యేకాధికారి లక్ష్మీసుభాషిణి


గ్రామసభలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి లక్ష్మీసుభాషిణి

కశింకోట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివాదాస్పద భూ సమస్యలు పరిష్కరించడమే మండల సమన్వయ కమిటీ లక్ష్యమని మండల ప్రత్యేకాధికారి లక్ష్మీసుభాషిణి చెప్పారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. భూ సమస్యలపై వచ్చిన వారి సమస్యలను తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీవీ.రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ కుమారస్వామి, ఎస్ఐ మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చెయ్యపేటలో తోడ పెద్దు ఉత్సవం


తోడపెద్దును దర్శించుకుంటున్న సురేంద్ర

కొత్తూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి మండలంలోని సుందరయ్యపేట పంచాయతీ అచ్చెయ్యపేట గ్రామంలో సింహాద్రి అప్పన్న తోడపెద్దు అచ్చు కార్యక్రమం శనివారం జరిగింది. రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్రం స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పీలా శ్రీకాంత్, కర్రి సన్యాసినాయుడు, చందక నరసింగరావు, భీమరశెట్టి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాడుబడ్డ బావిని మూసేయరూ..

అనకాపల్లి టౌన్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ముత్రాసు కాలనీ వద్ద పాడుబడిన బావిని తక్షణమే మూసేయాలని సీపీఎం నాయకులు కోరారు. సీపీఎం ప్రజాయాత్రలో భాగంగా దాసరిగెడ్డ, ముత్రాసు కాలనీల్లో శనివారం పర్యటించారు. రామాలయం వద్ద పాడుబడిన బావిలో అక్రమంగా బోర్‌వెల్ వేసి దొంగ కరెంటు మీటరు ఏర్పాటు చేసి నిబంధనలకు విరుద్ధంగా నీటిని తరలించి అమ్ముతున్న వారిపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. పాడుబడిన బావి నుంచి దుర్వాసన రావడంతో పాటు మూగజీవులు పడిపోయి మృతి చెందుతున్నామని, చిన్నపిల్లలు కూడా బావిలో పడే ప్రమాదం ఉందని, అందువల్ల తక్షణమే బావిని పూడ్చివేయాలని వారు విన్నవించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు గంటా శ్రీరామ్, పెంటకోట శ్రీనివాసరావు, కాళ్ల తేలయ్యబాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో అన్నసమారాధన

అనకాపల్లి టౌన్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక దేమునిగుమ్మం వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారి కళ్యాణోత్సవంలో భాగంగా శనివారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎస్.సుజాత ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు శ్రీవారిని ఆమె దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ బి.శ్రీనివాసరావు, ఈవో రాజసులోచన, ధర్మకర్తలు, అర్చకులు పాల్గొన్నారు.


ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన ర్యాలీ

లంకెలపాలెం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): లంకెలపాలెం కూడలిలో ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 79వవార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం ఆరోగ్యానికి హానికరమన్నారు. నగరంలో ప్లాస్టిక్ కవర్లు నిషేధమని, ప్రతి ఒక్కరూ గుడ్డ, నార సంచులు వినియోగించాలని ఆయన సూచించారు. అనంతరం దుకాణదారులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వార్డు శానటరీ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా నీలాంబరీదేవి ఆలయ ప్రారంభోత్సవం

సబ్బవరం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వంగలి గ్రామంలో శనివారం నీలాంబరీదేవి ఆలయ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం 6 గంటల నుంచి అమ్మవారిని గ్రామ ప్రజలు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కోలాటం, తప్పెడుగుళ్లు, నేల డ్యాన్స్‌లు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్, ఎంపీపీ బోకం సూర్యకుమారి, వైస్ ఎంపీపీ గోవింద, వైసీపీ నేత గండి రవికుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు గవర తులసీ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

నూకాంబిక అమ్మవారి ఆలయ ఈవోగా రాంబాబు బాధ్యతలు



అనకాపల్లిటౌన్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక నూకాంబిక అమ్మవారి ఆలయ ఈవోగా వెంపలి రాంబాబు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఆలయ ఇన్‌చార్జి ఈవోగా డిప్యూటీ కమిషనర్ ఎస్.సుజాత బాధ్యతలు నిర్వహించారు. దేవదాయ శాఖ రాంబాబును నూకాంబిక ఆలయం ఈవోగా నియమించడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు నూకాంబిక అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు.

జీవీఎంసీ జోన్ ఆర్వోగా రమణ


ఆర్వో కె.రమణ

అనకాపల్లిటౌన్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ అనకాపల్లి జోన్ రెవెన్యూ అధికారిగా కె.రమణ శనివారం బాధ్యతలు చేపట్టారు. గాజువాక జోన్ సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న రమణను అనకాపల్లికి ఇన్‌చార్జిగా బదిలీ చేశారు. ఈ మేరకు జోనల్ కమిషనర్ బి.వి.రమణను కలిసిన అనంతరం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఇన్‌చార్జి ఆర్వోగా ఉన్న సురేశ్‌కు గత నెలలో పదోన్నతి రావడంతో జీవీఎంసీ కార్యాలయానికి వెళ్లారు.

కాన్షీరామ్‌కు ఘన నివాళి

కొత్తూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): నెహ్రూచౌక్ కూడలిలో బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ జయంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ నేత సూదికొండ మాణిక్యాలరావు కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాన్షీరామ్ ఉన్నత విద్యనభ్యసించి రక్షణ శాఖలో ఉద్యోగిగా పనిచేశారన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ 1965లో చేపట్టిన పోరాటం ద్వారా ఉద్యమ జీవితం ప్రారంభమైందన్నారు. బహుజన రాజ్యాధికార సాధనకు పోరాటం చేయడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు.

నేడు టీడీపీ కార్యాలయం ప్రారంభోత్సవం

సబ్బవరం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పెందుర్తి మండలం సాధుమఠం వద్ద ఆదివారం ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభిస్తామని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గండి బాబ్జీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని టీడీపీ శ్రేణులతో పాటు ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, బూత్ కన్వీనర్లు, ఎన్టీఆర్ అభిమానులు తప్పనిసరిగా హాజరు కవాలని ఆయన కోరారు.



పద్మాపురంలో చెత్త ఊడ్చుతున్న ఆర్టీసీ జోనల్ చైర్మన్ దొన్నుదొర, అధికారులు, నాయకులు



ముంచంగిపుట్టులో అవగాహన కల్పిస్తున్న అధికారులు

అందరి సహకారంతో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర

వాడవాడలా స్వచ్ఛ దివస్

పాడేరురూరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులు కోరారు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం ఆవరణలో జిల్లా రెవెన్యూ అధికారిణి కె.పద్మలత మొక్కలు నాటారు. కలెక్టరేట్‌లో తడిచెత్త, పొడిచెత్తను వేసేందుకు చెత్త బకెట్‌లను ఏర్పాటు చేశారు. సర్వే సహాయ సంచాయలకులు దేవేంద్రుడు, అధికారులు, సిబ్బంది, సమాచార శాఖ, సర్వే విభాగం అధికారులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు ఆశయ సాధనకు కృషి: దొన్నుదొర

అరకులోయ: స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ఉద్యమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని విజయనగరం రీజియన్ ఆర్టీసీ చైర్మన్, టీడీపీ అరకు అసంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి సియ్యారి దొన్నుదొర అన్నారు. శనివారం మండలం పద్మాపురంలో నిర్వహించిన కార్య క్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ర్యాలీ చేపట్టారు. ఎంపీడీవో లవరాజు, పద్మాపుం ,పెదలబుడు సర్పంచులు సుస్మిత, దాసుబాబు,పలువురు నేతలు పాల్గొన్నారు.అనంతరం వీధుల్లో చెత్త తొలగించారు. ఈ కార్యక్రమంలో పద్మాపురం మాజీ సర్పంచ్ మహదేవ్, టీడీపీ మండల అధ్యక్షుడు శెట్టి బాబూరావు, తెలుగు మహిళ నాయకులు బొరిబొరి లక్ష్మి, బీజేపీ నాయకులు కిల్లో ఆనంద్ ,వార్డు మెంబర్లు నాగరాజు,అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిలో..

చింతపల్లి: స్వచ్ఛ ఆంధ్ర సాధనకు ప్రజలందరూ సహకరించాలని స్థానిక ఎంపీపీ కోరాబు అనుషదేవి అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్రకార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు నిర్వహించారు. తొలుత అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు.



చింతపల్లిలో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం

క్లీన్ ఇండియా, గ్రీన్ ఇండియా ముగ్గు వేసిన చింతపల్లి మహిళ కె. శ్రీలక్ష్మి ప్రథమ స్థానం, తడి, పొడి చెత్తపై ముగ్గువేసిన బైలుకించంగి అంగన్‌వాడీ కార్యకర్త మోరి తేజారాణి ద్వితీయ, చింతపల్లి యువతి కె. ప్రసన్నకుమారికి తృతీయ స్థానం లభించింది. విజేతలకు ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యూఎస్‌వీ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ గోపీనాయక్ శారద, సర్పంచ్ దురియా పుష్పలత, ఏపీవో రాజు, కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు

జి. మాడుగులలో..

జి.మాడుగుల: మండలంలోని వంజరిలో మొక్కలు నా టాలని, ప్లాస్టిక్ నిషేధంపై ర్యాలీ చేపట్టారు. నుర్మతి పాఠశాలలోహెచ్ఎం. అంబిడి శ్యాంసుందర్ ఆ ధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ నాయకులు వి.చిరంజీవినాయుడు, మోహనరావు, దేముళ్లనాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్ మత్స్యకొండబాబు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

అనంతగిరిలో..

అనంతగిరి: స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలని ఎంపీడీవో ఏవీవీకుమార్, తహశీల్దార్ వీ మాణిక్యం పిలుపు నిచ్చారు.. శనివారం మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ నిషేధం పక్కాగా అమలుచేయాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు వి క్రయిస్తే జరిమానా విధిస్తామన్నారు. కార్యక్రమంలోని ఎంఈవో కిల్లో బాలజీ, ఆర్ఐ శంకరరావు, కార్యదర్శి దేవా, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

పెదబయలు: పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని ఎంపీడీవో ఎల్. పూర్ణయ్య తెలిపారు. శనివారం మండలంలోని గల 23 పంచాయతీల్లో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఉన్నత పాఠశాల నుంచి మూడు రోడ్ల కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక వర్తకులు, ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రంగారావు, ఎంఈవోలు కృష్ణమూర్తి, పుష్పజోసెఫ్, ఏవోపీఆర్‌డీ నరసింగరావు, ఇత అధికారులు, పంచాయితీ కార్యదర్శి రమేశ్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

సీలేరులో...

సీలేరు: సీలేరులో స్థానిక ఏపీ జెన్‌కో అధికారులు, ఇంజనీర్లు, ఉద్యోగులు జెన్‌కో కాలనీ పరిధిలోని చెత్తను, ప్లాస్టిక్ కవర్లను తొలగించి శుభ్రపరిచారు. స్థానిక పోస్టాఫీస్ వద్ద అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద స్వచ్ఛ ఆం ధ్ర ప్రతిజ్ఞ చేశారు. పంచాయతీ కార్యదర్శి పరశురామ్ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది మార్కెట్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ జెన్‌కో ఈఈ శ్రీనివాసరెడ్డి,రాజేంద్ర ప్రసాద్, సర్పంచి దుర్గో, ఉపసర్పంచి వల్లి ప్రసాద్, కూటమి నాయకుడు సీహెచ్ రాము, బాలు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటుతున్న జిల్లా రెవెన్యూ అధికారి పద్మలత

పర్యావరణాన్ని పరిరక్షించాలి: గిరిజన శాఖ ఇన్‌చార్జి డీడీ రజని

ముంచంగిపుట్టు: ప్రతీ ఒక్కరూ ప్లాస్టిక్ వస్తువుల వినియోగానికి దూరంగా ఉండాలని పాడేరు గిరిజన సంక్షేమ శాఖ ఇన్‌చార్జి డిప్యూటీ డైరెక్టర్ (డీడీ) రజని అన్నారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన వారపు సంతలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు, వస్తువులతో అనర్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో సూర్యనారాయణ, ఈవోపీఆర్డీవో చిన్నాన, పంచాయతీ కార్యదర్శులు, సీఆర్‌పీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులకు దూరంగా ఉంటాయని దేవరాపల్లి సర్పంచి, టీడీపీ సీనియర్ నాయకుడు సిరిబాల బుజ్జిబాబు అన్నారు. శనివారం దేవరాపల్లిలో ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజలతో కలిసి ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎస్. స్వామినాయుడు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు



సీలేరులో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు


జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక



ఎంపికైన రాజేశ్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జి.మాడుగుల, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : స్థానిక బాలురు- 1 ఆశ్రమ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి లాంగ్ జంప్‌లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో ఎంపికయ్యాడు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పాంగి రాజేశ్ ఇటీవల గుంటూరులో జరిగిన అండర్ -14 పోటీల్లో పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచి ఝార్ఖండ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. దీంతో సదరు విద్యార్థిని కలెక్టర్ దినేశ్‌కుమార్ అభినందించారు. ఈ విద్యార్థికి పాఠశాల హెచ్ఎం. ఎం.బాలరాజు, పీడీ చిట్టిబాబు, పీఈటీ, ఉపాధ్యాయులు టి.టింగేశ్వరరావు, గోపాలపాత్రుడు శనివారం అభినందనలు తెలిపారు.

పాడేరు ఎంపీడీవోగా తేజరతన్



నూతన ఎంపీడీవో తేజరతన్‌కు పుష్పగుచ్ఛమిస్తున్న సచివాలయ కార్యదర్శులు చిన్ని తదితరులు

పాడేరురూరల్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా జె.తేజరతన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ఎంపీడీవోగా పనిచేసిన ఎస్.డేవిడ్‌రాజును జి.మాడుగులకు, జి.మాడుగుల ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న తేజరతన్‌ను ఇక్కడికి పరిపాలన సౌలభ్యం కోసం జడ్పీ సీఈవో పి.నారాయణమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు తేజరతన్ శనివారం బాధ్యతలను స్వీకరించారు. ఆయనను ఈవోపీఆర్‌ఆర్‌డీ ఆర్‌వీఎస్.రమేష్, ఏవో ఎ.మహేశ్వరరావు, కార్యాలయం సిబ్బంది, గ్రామ కార్యదర్శులు ఓలేసు చిన్ని, సత్యనారాయణ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

27 నుంచి సీలేరులో నూకాలమ్మ ఉత్సవాలు



అమ్మవారు

సీలేరు, మార్చి 15 , (ఆంధ్రజ్యోతి): సీలేరు జల విద్యుత్ కేంద్రం వద్ద నూకాలమ్మ అమ్మవారి ఉత్సవాలు ఈ నెల 27 నుంచి ప్రారంభం కానున్నట్టు ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. ఐదు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో తొలిరోజు అమ్మవారి గరగ అలంకరణ, 29 న కొత్తఅమావాస్య రోజున ప్రధాన పండుగను నిర్వహిస్తామన్నారు. అదే రోజు భక్తులు తమ మొక్కులను తీర్చుకోవచ్చునని నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 30 న అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక కుంకుమ పూజలు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. తిరిగి ఏప్రిల్ ఒకటోతేదీన తలుపులు తెరిచి అమ్మవారికి మరుపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.

పోలవరం నిర్వాసితులను కాలనీలకు తరలించాలి: కలెక్టర్

పాడేరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులను పునరావాస కాలనీలకు తరలించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ ఆదేశించారు. తన కార్యాలయం నుంచి పోలవరం ప్రాజెక్టు పరిపాలనాధికారి, చింతూరు ఐటీడీఏ పీవో, రోడ్లు, భవనాలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. పునరావాస కాలనీల్లో తాగునీరు, విద్యుత్, రోడ్లు తదతర మౌలిక సదు పా యాలు కల్పించాలన్నారు. భూములు కోల్పోయిన రై తులకు సకాలంలో పరిహారం, భూములకు ప్రత్యా మ్నాయ భూములు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే, రైతులకు మెట్టు, పల్లపు భూముల్లో ఏది కావాలంటే ఆ భూములను గుర్తించి రైతులకు అం దిం చాలని కోరారు. భూ సేకరణ, పునరావాస కల్పన ప్రక్రి యలు వేగవంతం చేయాలన్నారు. పునరావాస కాలనీల్లో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసి నిర్వాసితులను తరలింపు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం ప్రాజెక్టు పరిపాలనాధికారి వి.అభిషేక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సరళా వం దనం, చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వభరత్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఇళ్ల బిల్లులు వెంటనే చెల్లించాలి: సీపీఎం



గృహ లబ్ధిదారులతో మాట్లాడుతున్న సీపీఎం కార్యదర్శి అప్పలనర్స

ముంచంగిపుట్టు, మార్చి 15(ఆంధ్రజ్యోతి) : పీఎం జన్‌మన్ గృహాల లబ్ధిదారులకు బకాయి ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స అన్నారు. మండలంలోని బంగారుమెట్ట పంచాయతీ మాలగుమ్మి గ్రామంలో శనివారం ప్రజా చైతన్య యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పలనర్స మట్లాడుతూ పీవీటీజీలకు పీఎం జన్‌మన్ గృహాలకు కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు చొప్పున ఇవ్వాలన్నారు. మాలగుమ్మి సమీపంలో వంతెన నిర్మించాలని, గిరి గ్రామాల్లో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీల సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నేతలు దాసు, నర్సయ్య, గిరిజనసంఘం నేతలు శ్రీను, చంద్రయ్య, కొండయ్య, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నీకి ఎంట్రీలు ఆహ్వానం

పాడేరురూరల్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): పాడేరు మోదకొండమ్మ జాతర మహోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి మెగా క్రికెట్ టోర్నీని నిర్వహించనున్నట్టు నిర్వాహకులు కె.దుర్గారావు, ఎస్.రాంబాబు, బాకూరు మహేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రికెట్ టోర్నీని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తామన్నారు. సుమారు నెల రోజులు పాటు ఏకధాటిగా నాకౌట్ పద్ధతిలో టోర్నీ కొనసాగుతుందన్నారు. టోర్నీలో గెలుపొందిన జట్లకు ప్రథమ బహుమతి రూ. 1.20 ల క్షలు, ట్రోఫీ, ద్వితీయ బహుమతి రూ. 60 వేలు, ట్రోఫీ, బెస్టు టీమ్‌కు రూ. 20 వేలు, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ రూ. 15 వేలతో పాటు వ్యక్తిగత విభాగంలో ఒక్కొక్కరికీ రూ. 5 వేలు, ట్రోఫీలను అందజేస్తామన్నారు. ఈ మెగా క్రికెట్‌లో పాల్గొనే జట్లు రూ. 3 వేలు ఎంట్రీ ఫీజు చెల్లించి ఈ నెల 20వ తేదీ లోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పీస్ బాల్‌తో మేట్‌పై క్రికెట్ ఆడిస్తామన్నారు. ఆ సక్తి గల క్రీడాకారులు ఫోన్లు: 89198 54104, 6302 694492 ఫోన్‌చేసి అడ్వాన్స్ ఎంట్రీ ఫీజు రూ. 1500 చెల్లించి టీమ్ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

బాలికల ఆరోగ్యంపై శ్రద్ధ : సీడీపీవో



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న సీడీపీవో నీలిమ

డుంబ్రిగుడ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): కిశోరీ బాలికల ఆరోగ్యంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సీడీపీవో నీలిమ అన్నారు. కిల్లోగుడ బాలికల పాఠశాలలో శుక్రవారం ఆమె కిశోరీ వికాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కిశోరి బాలికల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు పాల్గొన్నారు.

జి.మాడుగులలో కొనసాగుతున్న చలి

జి.మాడుగుల, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చలి తగ్గడంలేదు. ఉదయం నుంచి 9గంటల వరకు చలి వీడడంలేదు.. శనివారం ఏజెన్సీ వ్యాప్తంగా నమోదైన ఉష్ణోగ్రతల్లో మండలంలో అత్యల్పంగా 33.2 శాతంగా నమోదైంది. ఇక పదిగంటల నుంచి ఎండ తీవ్రత అధికమై, మధ్యాహ్నంనకు ఉక్కబోత నెలకొంటోంది.

నకిలీ సరకుల విక్రయాలపై అప్రమత్తం

కలెక్టర్ ఏఎస్. దినేశ్‌కుమార్

పాడేరు, మార్చి 15(ఆంధ్రజ్యోతి): మార్కెట్లలో నకిలీ సరకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్ సూచించారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం పురస్కరించుకుని కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధానంగా వారపు సంతల్లో విక్రయించే నాసిరకం ఆహార పదార్థాలు, శీతలపానీయాలు, ఆహార నాణ్యతా ప్రమాణాలు లేని ప్యాక్డ్ ఫుడ్ ఐటమ్స్‌పై తనిఖీలు చేపట్టాలన్నారు. ఆహార భద్రతా చట్టంలో భాగంగా అటువంటి సరకులను విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. వినియోగదారులను మోసం చేస్తున్న వ్యాపారుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని కలెక్టర్ సూచించారు. వినియోగదారులు తమకున్న హక్కులపై సంపూర్ణంగా అ వగాహన ఏర్పరచుకోవాలని, ఇందుకు వినియోగదారుల సంఘాలు కృషి చేయాలన్నారు. అలాగే ప్రజలు కొనుగోలు చేసిన వస్తువులు లేదా సరకులు నిర్దిష్టమైన నాణ్యత, పరిమాణం, ధర ఉండాలన్నారు. అలా లేకుంటే చట్టప్రకారం చర్యలు చేపట్టవచ్చునన్నారు. ఏప్రిల్ నుంచి జిల్లాలో అమలు చేస్తున్న ప్లాస్టిక్ నిషేధానికి ప్రజలంతా సహకరించాలని కలెక్టర్ కోరారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, సివిల్‌సప్లై అధికారులతో కలిపి నెలకు దీనిపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. జిల్లాను పూర్తి స్థాయిలో ఆర్గానిక్ జిల్లాగా మార్చేందుకు అవసరమైన చర్యలు చేపడతామని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్, డీఆర్‌వో పద్మలతను వినియోగదారుల సంఘం నేతలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి బి.గణేశ్‌కుమార్, డీఆర్‌వో కె.పద్మలత, జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షుడు బూడిద చిట్టిబాబు, కార్యదర్శి కె.రమేశ్, సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ దినేశ్‌కుమార్



ఎన్నికైన కమిటీ అధ్యక్ష, ఉపాధ్యాయులు, సభ్యులు

మండల స్థాయి పెసా కమిటీ అధ్యక్షుడిగా శంకరరావు

హుకుంపేట మార్చి 15 ఆంధ్రజ్యోతి; మండల స్థాయి పెసా కమిటీ ఎన్నిక స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగింది. 33 పంచాయతీలకు చెందిన అధ్యక్షులతో ముందుగా సమావేశం నిర్వహించారు. అనంతరం మండల కమిటీ ఎన్నికలు నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా చపాలి శంకరరావు, ఉపాధ్యక్షుడిగా సాగరి అప్పలకొండ, ప్రధాన కార్యదర్శులుగా జన్ని వెంకటరమణ కోశాది పాడి, భరత్, ప్రధాన సలహాదారుడు కుంతరావులతోపాటు సభ్యులుగా మాజ్జి నాగమణి కుమారి, కిరసాని మత్స్యరాజు, కిల్లో ఆశోక్‌మోహన్‌లు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన ప్రతినిధులు మాట్లాడుతూ, గిరిజన హక్కులు, 1/70 చట్టం పటిష్ఠతకు పని చేస్తామన్నారు. అనంతరం ఎన్నికైన వారికి ధ్రువ పత్రాలను ఎంపీడీవో అందించారు.

బొయితిలిలో క్రికెట్ పోటీలు



క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న సర్పంచి మాలన్న నిర్వాహకులు

జి.మాడుగుల, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): బొయితిలలో రాసకొండ బాల చెల్లమ్మ ఉత్సవాలు పురస్కరించుకుని ఏర్పాటుచేసిన క్రికెట్ పోటీలను సర్పంచి లసంగి మాలన్న శనివారం ప్రారంభించారు. శ్రీరాసకొండ బాల చెల్లమ్మ ఉత్సవాలను ఈ నెల 28 నుంచి ఘనంగా నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గిన్నెకోట ఎంపీటీసీ సభ్యుడు జి.కొండబాబు,హెచ్ఎం అప్పలకొండ, నిర్వాహకులు నాయుడు, సింహాద్రి, రమేశ్, ఇతర నాయకులు రమణబాబు, భగవాన్, పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు.. స్వగ్రామాలకు విద్యార్థులు



చింతపల్లిలో పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు

చింతపల్లి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ పరీక్షలు ముగియడంతో విద్యార్థులు స్వగ్రామాలకు ప్రయాణమయ్యారు. ఈనెల ఒకటి నుంచి ఈనెల 15 వరకు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షలు రాశారు. పరీక్షలు ముగియడంతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏపీ గురుకులం, కస్తూర్బా విద్యాలయం ఇంటర్ విద్యార్థులు ఉత్సాహంగా స్వగృహాలకు ప్రయాణమయ్యారు. స్థానిక ఏపీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ రామేశ్వరం మాట్లాడుతూ, అయితే మార్చి నెలాఖరు వరకు మాత్రమే ఇంటర్మీడియట్ విద్యార్థులకు సెలవులు ఉంటాయని, ఏప్రిల్ ఒకటో కళాశాల పునఃప్రారంభం అవుతుందని తెలిపారు. మిగిలిన వారికి ఏప్రిల్ 23తేదీ నుంచి మే నెలాఖరు వరకు సెలవు ఉంటాయని, జూన్ ఒకటోతేదీన కళాశాల ప్రారంభమవుతుందన్నారు.

డుంబ్రిగుడ: ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. డుంబ్రిగుడ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు జరగగా, శనివారం ద్వితీయ సంవత్సర పరీక్షతో ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షకు 178 మంది విద్యార్థులు హాజరైనట్టు చీఫ్ సూపరింటెండ్ పూర్ణేశ్వరరావు తెలిపారు.

‘ఆదివాసీల స్థైర్యాన్ని దెబ్బతీస్తే సహించం’

జి.మాడుగుల, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : ఆదివాసీల భూ హక్కు చట్టం 1/70ని నిర్వీర్యం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజుకో ప్రకటన చేస్తూ ఆదివాసీలపై మానసికం ఇబ్బంది పాలుచేస్తే సహించమని దండకారణ్య ఉద్యోగ సమితి కేంద్ర కమిటీ సభ్యుడు మాణిక్యం సమిరెడ్డి హెచ్చరించారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ. ఇటీవల అ సెంబ్లీలో ఇటీవల రంపచోడవరం ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఎందరో ఆదివాసీల పోరాటాల ఫలితంగా అమలులోకి వచ్చిన 1/70 చ ట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను ఆదివాసీ సమాజం ఊరుకోదని హెచ్చరించారు. ఏ చట్టం ద్వారా చట్ట సభలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారో కనీసం అవగాహన లేకుండా మాట్లాడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. రాజ్యాంగ పరమైన ఆదివాసీ చట్టాలపై అవగాహన లేని నాయకులు ఆదివాసీల పక్షాన చట్ట సభల్లో కొనసాగే నైతిక హక్కు లేదని, తక్షణమే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

‘పది’పరీక్షలకు సర్వం సిద్ధం

పెదబయలు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 17 నుంచి 30 వరకు జరగనున్న పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్టు స్థానిక ఎంఈవోలు కొమ్ము క్రిష్ణమూర్తి, గుమ్మ పుష్ప జోసెఫ్ తెలిపారు. పరీక్షలు జరగనున్న కేంద్రాలను శనివారం ఎంఈవోలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు పరీక్ష కేంద్రాలకు గాను మండలంలోని 13 ఉన్నత పాఠశాలల నుంచి 626 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని చెప్పారు. వీరిలో తెలుగు మీడియం నుంచి 417 మంది, ఇంగ్లీమ మీడియం నుంచి 209 మంది ఉన్నారన్నారు. జడ్పీ హైస్కూల్‌లో 220 , గరుకుల పాఠశాలలో 220, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల - 1లో 186 మంది రాయనున్నారని తెలిపారు. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని కేంద్రాలలో తాగు నీరు, విద్యుత్, అవసరమైన బెంచీలు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్ష కేంద్రాల చీఫ్ సుపరిండెంట్లు సతీశ్‌కుమార్, శంకర్‌రావు, నారాయణ, అధికారులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

‘విద్యార్థి మృతికి బాధ్యులపై చర్యలు చేపట్టాలి’

పాడేరురూరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): చింతపల్లి బాలుర ఆశ్రమ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థి పాంగి జోసెఫ్ మృతికి బాధ్యులుగా పాఠశాల హెచ్‌ఎం, వసతిగృహ నిర్వాహకునిపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజశేఖర్ డిమాండ్ చేశారు. సంఘ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలపై అధికారుల పర్యవేక్షణ లేకవిద్యార్థుల మరణాలు చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి విద్యార్థి మృతిపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు చేపట్టాలని, మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించి ప్రభుత్వం ఆదుకోవాలని, వసతిగృహాల్లో వాచ్‌మేన్‌లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వి.కృష్ణపాల్గొన్నారు.

ప్రతి సోమవారం ‘మీ కోసం’

పాడేరురూరల్, మార్చి15(ఆంధ్రజ్యోతి): కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ ఆదేశాల మేరకు ఈనెల 17వ తేదీ సోమవారం నుంచి ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తహసీల్దార్ వి.త్రినాథరావు నాయుడు, ఎంపీడీవో జె.తేజరతన్ శనివారం తెలిపారు. ఇక పై ప్రతీ సోమవారం అర్జీదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని శాఖల మండల స్థాయి అధికారులు హాజరు కావాలన్నారు.

ముత్యాలమ్మ జాతరపై గ్రామ సభ వాయిదా

చింతపల్లి, మార్చి 14 (ఆంధ్రజ్యోతి):స్థానిక ముత్యాలమ్మ జాతరపై శనివారం నిర్వహించాల్సిన గ్రామ సభ వాయిదా పడింది. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాలు, పార్టీల నాయకులకు ముందుగా సమాచారం చేరవేయనందున ఈ సభ వేయాలని ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరావు సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు నిర్వాహకులకు తెలియజేశారు. త్వరలో ఈ సభ నిర్వహిస్తామన్నారు. నూతన ఉత్సవ కమిటీని ఎన్నుకుంటామన్నారు.

ఐదు ఎకరాల్లో యూకలిప్టస్ తోటలు దగ్ధం

దేవరాపల్లి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కేఎం. పాలెంలో శనివారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఐదు ఎకరాల్లో యూకలిప్టస్ తోటలు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో ఎలా సంభవించిందో తెలీదు. అందరూ పొలం పనులకు వెళ్లిన సమయంలో కోళ్ల ఫారానికి ఎదురుగా ఉన్న యూకలిప్టస్ తోటల నుంచి మంటలు చెలరేగడంతో గ్రామస్థులు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. అయినప్పటికీ మంటలు ఎగిసిపడుతుండడంతో చోడవరం అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందజేశారు. అగ్ని మాపక శకటం వచ్చేసరికి తోటలు దగ్ధమయ్యాయని సర్పంచ్ రామకృష్ణ తెలిపారు. అగ్ని ప్రమాదంలో సిరసపల్లి రాము, దేముడమ్మ, రాములమ్మ, చౌడువాడ లక్ష్మి, అప్పలనర్స, అప్పనాయుడు, బోను సింహాచలంనాయుడు, లక్కరాజు భూషణం, చెందిన తోటలు దగ్ధమయ్యాయి. వీరికి రూ.ఐదు లక్షల మేర నష్టం వాటిల్లింది.

దిబ్బిడిలో ఆరు ఎకరాల సరుగుడు తోటలు..

బుచ్చెయ్యపేట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దిబ్బిడిలో శనివారం మధ్యాహ్నం సంభవించిన అగ్నిప్రమాదంలో ఆరు ఎకరాలకుపైగా సరుగుడు తోటలు దగ్ధమ య్యాయి. గ్రామానికి చెందిన ముమ్మిన నాగరాజు, పాతాళ శ్రీని వాసరావు, కందికొండ శ్రీను, సేనాపతి సూరిబాబు, దేముడమ్మ, గోదా అమ్మాజీ, ముమ్మిన నూకరాజు తదితరులకు చెందిన సరు గుడు తోటలు కాలిపోయాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపుచేశారు. ప్రమాదంలో సుమారు రెండు లక్షలకుపైగా ఆస్తినష్టం వాటిల్లింది.

సంత వేలం రూ.1.75 లక్షలకు ఖరారు



మండల పరిషత్‌లో కార్యాలయంలో సంత వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

గొలుగొండ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏఎల్‌పురం వారపు సంత వేలం పాట రూ.లక్షా 75 వేలకు ఖరారైంది. మండల పరిషత్ కార్యాలంలో శనివారం ఎంపీడీవో మేరీరోజీ ఆధ్వర్యంలో సంత వేలం పాట నిర్వహించారు. మరిశే అప్పలనాయుడు పాటను పాడుకున్నారు. ఏడాది పాటు సంత నిర్వహణకుగాను ఖరారు చేసినట్టు ఎంపీడీవో తెలిపారు.

రీ సర్వేలో తప్పుల సవరణకు గ్రామసభ

గొలుగొండ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుండుపాల రెవెన్యూలో రీ సర్వేలో జరిగిన తప్పుల సవరణ కోసం శనివారం తహసీల్దార్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భూముల రీ సర్వేలో తప్పులు దొర్లితే సంబంధిత రెవెన్యూ అధికారులకు రైతుల వివరాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల భూములు బడాబాబుల ఆక్రమణ



నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు, గిరిజనులు

మాడుగుల రూరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని శంకరం పంచాయతీ పరిధిలో ఆక్రమణలో ఉన్న అసైన్డ్‌భూములను రీసర్వే చేసి గిరిజనులకు అప్పగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న, మండల కార్యదర్శి నరశింహమూర్తి, భవాని డిమాండ్ చేశారు. శనివారం కృష్ణంపాలెం, బొడ్డరేవు, మామిడిపాలెం, తాడివలస, పలు గ్రామాల గిరిజనులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులు భూములపై బడాబాబుల కన్ను పడిందని, డబ్బు ఆశ చూపి 99 ఏళ్ల లీజు పేరుతో భూములు కాజేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో దేవదాసు, రాజారావు, దేముడు, మంగ, సన్యాసమ్మ పాల్గొన్నారు.

మోదకొండమ్మకు మొక్కులు చెల్లింపు

మాడుగుల, మార్చి 15(ఆంధ్రజ్యోతి): స్థానిక సాగరం గ్రామంలోని పురుషులు స్త్రీ వేషధారణతో మోదకొండమ్మకు శనివారం మొక్కులు చెల్లిం చుకున్నారు. గ్రామం నుంచి మాడుగుల పట్టణంలోకి స్త్రీ వేషధారణతో పురుషులు గుంపుగా అమ్మవారి భక్తిపాటలు ఆలపిస్తూ డ్యాన్సులు చేస్తూ మాడుగులకు చేరుకున్నారు. వీరిని అందరూ ఆసక్తిగా తిలకించారు. మరికొంతమంది వీరిని ఆదరించి కొంతమేర నగదును కానుకలుగా అందించారు. ఈ నగదును వారు అమ్మవారి మొక్కు చెల్లింపులో వినియోగిస్తారు.

మూడు చోట్ల తాగునీటి బోర్లు ఏర్పాటు

బుచ్చెయ్యపేట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తైపురంలో రెండు, నీలకంఠపురంలో ఒక బోరు నిర్మాణానికి జడ్పీటీసీ సభ్యుడు దొండా రాంబాబు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైనచోట్ల జడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర గ్రాంట్ నుంచి అదనపు బోర్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ముచ్చకర్ల శ్రీను, పడాల నాగభూషణం, గోపిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పది పరీక్షలకు సర్వం సిద్ధం



చీడికాడ హైస్కూల్ బెంచీలపై హాల్‌టికెట్ నంబర్లు వేస్తున్న దృశ్యం

చీడికాడ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఎంఈవో కె.బొంజు బాబు తెలిపారు. ఈనెల 17వ తేది నుంచి ఈ పరీక్షలు జరగనుతున్నాయి. చీడికాడ హైస్కూల్ ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. చీడికాడలో 170మంది, మంచాల మోడల్ స్కూల్‌లో 186, కోనాం గురుకుల బాలికల పాఠశాలలో 131మంది పరీక్షలు రాయనున్నారని ఆయన తెలిపారు. ఆయన తోపాటు పరదేశి మాస్టారు, సీఆర్పీ కృష్ణ పాల్గొన్నారు.

దేవరాపల్లి: పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు ఎం.ఈఓ బి.పడాల్‌దాస్ తెలిపారు. దేవరాపల్లి, తెనుగుపూడి రెండు పరీక్షా కేం ద్రాల్లో 434 మంది పరీక్షలు రాయనున్నారన్నారు. దేవరాపల్లి ఉన్నత పాఠశాలలో పది గదుల్లో 230 మంది, తెనుగుపూడి బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 9 గదుల్లో 204 మంది పరీక్ష రాయనుండగా రెం డు కేంద్రాల్లో 21 మంది ఇన్విజిలేటర్లు పర్యవేక్షిస్తారన్నారు.

రైతులకు సబ్సిడీపై గేదెలు

బుచ్చెయ్యపేట, మార్చి 15(ఆంధ్రజ్యోతి): విశాఖ డెయిరీ రైతులకు సబ్సిడీపై గేదెలు అందిస్తున్నట్టు డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ తెలిపారు. నర్సీపట్నం యూనిట్ పరిధిలో 100 ముర్రాజాతి గేదెలు కొనుగోలుకు పాలకవర్గం తీర్మానం చేసినట్టు చెప్పారు. ఒకొక్క రైతు రూ.85వేలు విలువచేసే గేదెకు సబ్సిడీగా రూ.15వేలు, రైతు రూ.70వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

రక్తదాన శిబిరం రేపు

చోడవరం, మార్చి 15(ఆంధ్రజ్యోతి): దివంగత కన్నడ హీరో సేవాతపస్వీ పునీత్‌రాజ్‌కుమార్ జయంతి సందర్భంగా పునీత్ రాజ్‌కుమార్ బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17 సోమవారం స్థానిక దుడ్డువీధి కళ్యాణ మండపంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు గోలకొండ గణేశ్, సింగంపల్లి రవికుమార్, తప్పెట్ల గణేశ్, బీలా సతీశ్ తదితరులు తెలిపారు. యువత స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.



కొత్తూరు జంక్షన్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు, తదితరులు



దేవరాపల్లిలో దుకాణాలు తనిఖీ చేస్తున్న డీఎల్‌డీవో మంజులావాణి



నాతవరం: గుమ్మిడిగొండలో చెత్త తొలగిస్తున్న అధికారులు

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

▸▸ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు

చోడవరం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని స్థానిక ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించిన స్వ ర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొ త్తూరు జం క్షన్ వరకూ ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, ఈవో పీ ఆర్‌డీ మహేశ్, సీఐ అప్పలరా జు, పంచాయతీ ఈవో నారాయణ రావు, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఐ.వి. సత్యవతి, ఎన్ఎస్ ఎస్ పీవోలు, లెక్చరర్లు, స్థానిక కొత్తూరు హైస్కూల్ హెచ్ ఎం రామిరెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి వెంకట అ ప్పారావు పాల్గొన్నారు. లక్కవరం, గోవాడల్లో మొక్కలు నాటారు. సర్పంచులు బొడ్డేడ రామునాయుడు, ఎస్‌వీ. రమణ, ఏడువాక సత్యారావు తదితరులు పాల్గొన్నారు. రాయపురాజుపేటలో నిర్వహించిన కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ గంగాధర్, సర్పంచ్ బొడ్డేడ రామునాయుడు తదితరులు పాల్గొన్నారు. చోడవరంగౌరీశ్వరాలయం పుష్కరిణి వద్ద అటవీ శాఖ అధికారులు ప్లాస్టిక్‌వస్తువుల ఏరివేత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ రేంజి అధికారి పీవీ రవివర్మ, డీఆర్‌వో రాజగోపాల్, సిబ్బందితో పాటు, అర్చకులు కొడమంచిలి చలపతి పాల్గొన్నారు.

రావికమతం: స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌లో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని ఎంపీడీవో కె.వెంకన్నబాబు కోరారు. శనివారం రావికమతం, టి.అర్జాపురం గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు రాజాన కొండనాయుడు, టి. అర్జాపురం సర్పంచి మడగల ఫాల్గుణ, రావికమతం ఉప సర్పంచి గంజి మోదునాయుడు, ఈవోఆర్‌డీ భానోజీరావు, మండల పరిషత్ ఏవో స్వామి, కార్యదర్శులు పాతాల సత్యనారాయణ, కృష్ణ మోహన్ పాల్గొన్నారు.

పారిశుధ్యం లోపిస్తే చర్యలు: డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

రావికమతం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పారిశుధ్యం లోపిస్తే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా.జ్యోతి హెచ్చరించారు. శనివారం ఆమె కొత్తకోట పీహెచ్‌సీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లేబరు రూమ్, వాష్‌రూమ్, మందుల గది, ఆపరేషన్ థియేటర్, వైద్యాధికారుల గదుల పరిసరాలను ఆమె పరిశీలించారు. అనంతరం స్వచ్ఛాంధ్రపై సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆరోగ్య విస్తరణ అధికారి పి.రామారావు పాల్గొన్నారు.



రావికమతంలో ప్రతిజ్ఞ చేయిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో జ్యోతి

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి: డీఎల్‌డీవో మంజులావాణి

దేవరాపల్లి: షాపుల నిర్వాహకులు, వ్యాపారులు రోడ్లపై చెత్తవేస్తే జరిమానా విధిస్తామని డీఎల్‌డీవో మంజులా వాణి హెచ్చరించారు. స్వర్ణాంధ్రా, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆర్టీసీ కాంప్లెక్సు కూడలిలో మానవహారం నిర్వహించారు. తారువలో ప్రకృతి సాగు చేస్తున్న మహిళను సత్కరించారు. ఎంపీడీఓ సువర్ణరాజు, ఏవో కాంతమ్మ, ఏపీఎం ప్రభాకర్, సర్పంచి పెంటమ్మ, వీవీ పి.త్రినాథ్ పాల్గొన్నారు.



గొలుగొండ: పాకలపాడులో ర్యాలీ చేస్తున్న ఉద్యోగులు, నాయకులు

రోలుగుంట: మండల ప్రత్యేకాధికారి మనోహర్, ఎంపీడీఓ నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో రోలుగుంట, కొవ్వూరులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్ కాంతమ్మ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

చీడికాడ: గ్రామ పరిసరాల పరిశుభ్రతలో అందరూ భాగస్వామ్యం కావాలని స్థానిక ఎంపీడీవో పి.హేమసుందర్రావు కోరారు. ఖండివరం గ్రామంలో స్వచ్ఛత సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీరంరెడ్డి లక్ష్మి, ఇన్‌చార్జి ఈవోపీఆర్‌డీ పట్నాల గోపి, సీడీసీ చైర్మన్ సుంకరి శ్రీనివాసరావు, కోఆప్షన్‌మెంబర్ షేక్ సూర్యనారాయణ, టీడీపీ నేతలు కుచ్చు కళావతి, బందారు దయాకర్, ఎస్‌వీఎస్.నాయుడు, కార్యదర్శి వీలా పద్మావతి పాల్గొన్నారు.

గొలుగొండ: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం చెత్తను తొలగించే కార్యక్రమాలు చేపట్టారు. పాకలపాడు, జోగంపేట, పాతమల్లంపేట, గుండుపాల, గొలుగొండతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో చెత్తను తొలగించారు. తహసీల్దార్ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు రాజేశ్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాదేవిపేట: ఏఎల్‌పురం, నాగాపురం గ్రామాల్లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర నిర్వహించారు. నర్సీపట్నం డివిజనల్ పంచాయతీ అధికారి ఎస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ శ్రీనివాస్, కార్యదర్శి ఆశోక్ సర్పంచులు లోచల సుజాత, రఘురామ్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు చిటికెల తారకవేణుగోపాల్, ఎంపీటీసీ సభ్యులు చింతల బుల్లిప్రసాద్, కృష్ణ, నాయకులు బొడ్డు జమీలు పాల్గొన్నారు.

నాతవరం: మండల కేంద్రంతో పాటు గుమ్మిడిగొండ తదితర గ్రామాల్లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం న్విహించారు. గుమ్మిడిగొండ గ్రామంలో సర్పంచ్ పంచాడ పాప, టీడీపీ నేత చింతకాయల ప్రశాంత్ తదితరులు పరిశుభ్రం చేశారు, అలాగే నాతవరంలో నిర్వహించిన కార్యక్రమంలో తాండవ ప్రాజెక్టు కమిటీ, మాజీ చైర్మన్ కొండబాబు కరక అప్పలరాజు, పంచాయతీ కార్యదర్శి శేషు,సుర్ల అచ్చియ్యానాయుడు తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్‌ఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

నర్సీపట్నం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు శనివారం అందజేశారు. నాతవరం మండలం ఎంబీపట్నంకి చెందిన రాజుకు రూ.లక్ష, నాతవరానికి చెందిన శెట్టి శ్రీనివాసరావుకు రూ.53,250, మాకవరపాలెం సీతన్న అగ్రహారంకు చెందిన పల్లా గౌతంకు రూ.50 వేలు, బూరుగుపాలెంకి చెందిన చిటికెల సత్తిబాబుకు రూ.24,100 చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

టీడీపీ నూతన కార్యాలయం ప్రారంభం



టీడీపీ సభ్యత్వ కార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు

కె.కోటపాడు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో టీడీపీ నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి శనివారం ప్రారంభించారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు రొంగలి మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వారంలో ఒక రోజంతా పార్టీ శ్రేణులకు ఇక్కడ అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు రొంగలి మహేష్, నాయకులు బత్తి వెంకటరమణ, లెక్కల మల్లేశ్వరరావు, కన్నూరు సూర్యనారాయణ, సబ్బవరపు రామునాయుడు, జూరెడ్డి రాము, బొడ్డు అక్కునాయుడు, లెక్కల అవతారమూర్తి, పూడి నారాయణమూర్తి, పూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలు కొనసాగించాలి

మాకవరపాలెం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలు కొనసాగించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరేల్లి చిరంజీవి కోరారు. యువతకు రాయితీ రుణాలు మంజూరు చేయాలని విన్నవించారు. ఆయన వెంట సంఘం నేత గుడాల శ్రీను ఉన్నారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని విడనాడండి

మాకవరపాలెం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలని ప్రత్యేకాధికారి రామ్మోహన్‌రావు కోరారు. ఈ మేరకు శనివారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను ఆయన వివరించారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఎంపీడీవో సీతామహాలక్ష్మి, ఈవో బాలదొర పాల్గొన్నారు.

సారా నిర్మూలకు అందరూ సహకరించాలి

కృష్ణాదేవిపేట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో నాటుసారా నిర్మూలకు ప్రజలు సహకరించాలని ఎక్సైజ్ సీఐ వి.రామకృష్ణ కోరారు. గింజర్తి గ్రామంలో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ నాటుసారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమానికి అందరూ సహకరించాలనికోరారు. క్యాన్సర్, టీబీ తదితర రోగాలు, అనర్థాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ ఎస్‌కె రహీమ్, మాజీ సర్పంచ్ గెడ్డం సత్యనారాయణ పాల్గొన్నారు.

నాతవరం: నాటుసారా దుష్ఫలితాలను గిరిజనులు తెలుసుకోవాలని ఎక్సైజ్ ఎస్ఐ ఎస్‌కె రహీమ్ కోరారు. సరుగుడులో శనివారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ సారా వల్ల ఆరోగ్యం పాడై కుటుంబాలు వీధిన పడుతున్న విషయం తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎస్.లక్ష్మణమూర్తి, సర్పంచ్ జి.గంగరాజు వీఆర్వో హరిబాబు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

కృష్ణాదేవిపేట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): కృష్ణాదేవిపేట, కొంగసింగి, నాగాపురం తదితర గ్రామాల్లో సైబర్ నేరాలపై శనివారం ఎస్ఐ వై.తారకేశ్వరరావు అవగాహన సదస్సులు నిర్వహించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన డిజిటల్ విడియో ద్వారా ప్రజలకు అర్థమయ్యేలా చట్టాలు, మోసాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నేరాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదని చెప్పారు. ఏఎస్ఐ గురుమూర్తి పాల్గొన్నారు.

జీడిపిక్కల పరిశ్రమలో లోపాలపై తహసీల్దార్ ఆగ్రహం

రావికమతం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మేడివాడ శివారున సన్ ఫుడ్ కార్పొరేషన్ జీడి పిక్కల ప్రాసెసింగ్ పరిశ్రమంలో మహిళా కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడంపై యాజమాన్యంపై స్థానిక తహసీల్దార్ బి.వెంకట రమణ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పరిశ్రమలో ఆయన ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. 2010లో ప్రారంభమైన ఈ కంపెనీలో రోజూ 190 మంది మహిళ కార్మికులు పనిచేస్తుండగా వీరి కోసం యాజమాన్యం పూర్తిస్థాయిలో వాష్ రూమ్, రెస్ట్‌రూమ్స్ లేకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. వీటిని తక్షణమే ఏర్పాటు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. హెచ్‌డీటీ జి.అప్పలనాయుడు పాల్గొన్నారు.

పీవీటీజీలకు సాగు హక్కు కల్పించాలని వినతి

గొలుగొండ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): చంద్రయ్యపాలెం గ్రామంలో పీటీజీలకు సాగుహక్కు కల్పించాలని సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి తహసీల్దార్‌కు శనివారం వినతిపత్రం అందించారు. ఎన్నో ఏళ్లగా సాగు చేసుకుంటున్న భూములకు హక్కు కల్పించాలని ఆమె కోరారు.

ఘనంగా వెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలు



కుటుంబ సభ్యులతో దర్శనం చేసుకొంటున్న హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల

బుచ్చెయ్యపేట, మార్చి 15(ఆంధ్రజ్యోతి): వడ్డాది వెంకన్న 152వ వార్షిక కళ్యాణ మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో చివరిరోజు శనివారం స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు కుటుంబ సమేతంగా శనివారం స్వా మివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు ఘన స్వాగతంపలికి స్వామివారి దర్శనం కల్పించి అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు. ఆయన వెంట దొండా నరేశ్, తదితర నాయకులున్నారు. ఉత్సవాలు చివరిరోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. గిరిజాంబగిరి మార్మోగింది. అర్చకులు అంగర శ్రీకాంత్ ఆచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఈవో టీఎస్ఎస్.శర్మ, ఆలయ అధికారులు రాత్రికి స్వామివారికి పుష్పాంజలిసేవ నిర్వహించనున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



బెంచీలపై హాల్ టిక్కెట్ల నంబర్లు వేస్తున్న సిబ్బంది

కృష్ణాదేవిపేట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): గొలుగొండ మండలం కృష్ణాదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కేంద్రంలో స్థానిక హైస్కూల్ విద్యార్థులు 140 మంది, నాతవరం మండలం రామన్నపాలెం హైస్కూల్ విద్యార్థులు 27 మంది, స్థాయిక సెంటెయిన్స్ ప్రైవేటు స్కూలుకు చెందిన 14 మందితో కలిపి మొత్తం 181 మంది పరీక్షలకు హాజరు కానున్నారు. శనివారం తరగతి గదుల్లో బెంచీలకు ఉపాధ్యాయులు హాల్ టిక్కెట్ నంబరు స్టిక్కర్లు అంటించారు. ఇప్పటికే ఫర్నిచర్‌తో పాటు తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ తదితర అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచినట్టు చీఫ్ సూపరింటెండెంట్ దరిశి సత్యనారాయణ, డీవో కోటేశ్వరరావు తెలిపారు. పరీక్షా కేంద్రంలో ఎటువంటి మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా చర్యలు చేపట్టామన్నారు. విద్యార్థులు అర్ధ గంట ముందుగా హైస్కూల్‌కు హాజరుకావాలని తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ విధిస్తున్నట్టు ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు.

పిరమిడ్ కేంద్రంలో సేవలకు గుర్తింపుగా సన్మానం

మాడుగుల రూరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : మాడుగుల శివారు ఎం.కోడూరు వద్ద పిరమిడ్ ధ్యాన మందిరంలో అందించిన సేవలతో పాటు ధ్యాన ప్రచార వ్యాప్తికి కృషి చేసిన సుధాకర్ చౌదరి, జయమ్మ దంపతులకు శనివారం పలువురు శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ధ్యానం వల్ల మానసిక ప్రశాంతతో పాటు ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. ఈ అంశాల్లో చౌదరి దంపతులు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పుప్పాల లక్ష్మీనారాయణ, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

వాణిజ్య పంటల సాగుపై రైతుల్లో అవగాహన కల్పించాలి

▸▸ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

కె.కోటపాడు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): వాణిజ్య పంటలు సాగుపై రైతులకు ప్రజా ప్రతినిధులకు, అధికారులు అవగాహన కల్పించాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సూచించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా చౌడువాడ ఎంపీటీసీ సభ్యుడు ఏటుకూరి రాజేష్ ఈ ఏడాది నష్టాల బారిన పడిన చెరకు రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు తక్కువ సమయంలో ఎక్కువ లా భాలు వచ్చే మొక్కజొన్న, కూరగాయలు, పూల సాగును చేపట్టాలని తెలిపారు. మొక్కజొన్న రెండు మూడు నెలల్లో పంట చేతికి వస్తుందన్నారు. విశాఖనగరంలో బెంగళూరు నుంచి వచ్చే పూలకు డిమాండ్ ఉందన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక రైతులు పూల సాగు రైతులకు శిక్షణ ఇస్తామన్నారు. మండలంలో సాగచేసిన కూరగాయల వల్లే రూ. 450 కోట్ల టర్నోవర్ జరిగిందని చెప్పారు. ఉపాధి పథకంలో రైతులకు మామిడి, జీడి, నిమ్మ, సపోటా, డ్రాగన్ ఫ్రూట్ తదితర పండ్ల మొక్కలు ఉచితంగా అందిస్తున్నట్టు ఏపీఓ అప్పలరాజు ఈ సందర్భంగా వివరించారు. ఆసక్తి ఉన్న రైతులు పొలాల్లో ఊట గుంటలు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. అలాగే, వీటిలో చేపలు పెంపకానికి 40 శాతం సబ్సిడీ అందిస్తున్నట్టు వివరించారు. వేసవి దృష్ట్యా పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు టెంట్లు ఏర్పాటుతో పాటు మజ్జిగ అందించాలని ఎమ్మెల్యే బండారు సూచించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ నీటిపారుదల విద్యుత్, విద్య, వైద్య, రెవెన్యూ పశుపోషణ పై సంబంధిత అధికారులు వారి నివేదికలను సభ్యులకు వివరించారు. ఎంపీడీవో సాంబశివరావు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, తహశీల్దార్ రమేశ్‌బాబు, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

వినియోగదారుల దినోత్సవం

చోడవరం, మార్చి15 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రపంచ వినియోగదారుల దినోత్సవంను ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ కో ఆర్డినేటర్ ఎస్.ఏ బాబు, వినియోగదారుల హ క్కులను వివరించారు, కార్యక్రమం లో వాణిజ్యశాస్త్ర విభాగం హెచ్‌ఓడీ వి. అప్పలనాయుడు, బిచ్చమ్మ, ఎన్ఎస్ఎస్ పీవోలు మాల్యాద్రి, రత్నప్రభ, మల్లిబాబు, పాల్గొన్నారు.


బాధితులకు సాయం

దేవరాపల్లి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): చైతన్య గొంప చారిటబుల్ ట్రస్టు చేయూతనందిస్తుందని ట్రస్టు వ్యవస్థాపకుడు ఎల్లేటి. కరుణాకరరావు పలువురికి ఆర్థిక సాయం చేశారు. దేవరాపల్లికి చెందిన చల్లా పార్వతి (క్యాన్సర్ బాధితురాలు), వైద్య ఖర్చులు నిమిత్తం రూ.10 వేలు, ఉన్నత విద్యకు తాటికొండ శ్రావణికి రూ.10వేలు, విజయనగరం జిల్లా జామికి చెందిన సూర్యశివాని కి రూ.25 వేలు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్య, వైద్యపరంగా తాను సాయం అందించేందుకు ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో గొర్లె. దేముళ్లు, జి.సత్తిరాజు, దుక్కా సత్తిబాబు, బాబ్జి, దేముడమ్మ, శ్రీను పాల్గొన్నారు.

చికెన్ ధరలు	
బ్యాగ్	రూ.లలో
రైతు ధర	70.00
లైవ్ ధర	90.00
విత్ స్కిన్	150.00
స్కిన్ లెస్	160.00

కోడి గుడ్లు (నెక్)	
వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	400
విజయనగరం	404
శ్రీకాకుళం	404





ఘనంగా వెంకన్న పుష్పయాగోత్సవాలు



కల్యాణ వేంకటేశ్వరుడికి పూజలు చేస్తున్న దృశ్యం

నక్కపల్లి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉపమాక క్షేత్రంలో శ్రీవారి కల్యాణోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి నుంచి పుష్పయాగోత్సవాలు ప్రారంభమయ్యాయి. రాత్రి 9 గంటలకు ఆలయంలోని అద్దాలమండపంలో ఉభయదేవేరులతో కూడిన స్వామివారి ఉత్సవమూర్తులను పలు రకాల పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించారు. ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, అర్చకులు కృష్ణమాచార్యులు, శేషాచార్యులు, రాజగోపాలాచార్యులు, పవన్‌కుమార్ తదితరులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే పౌర్ణమి తిథి సందర్భంగా శుక్రవారం అర్ధరాత్రి 12 గంటలకు స్వామివారి తిరువీధి సేవ ఘనంగా జరిగింది. స్వామివారు రథాన్ని పూలమాలలతో అలంకరించి ఊరేగించారు.

కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ ఒకరి మృతి

కశింకోట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తాళ్లపాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మట్టా శ్రీనివాసరావు (42) కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడని సీఐ అల్లు స్వామినాయుడు తెలిపారు. మృతుడు భార్య మట్టా వెంకటలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

గల్లంతైన మత్స్యకారుడి మృతదేహం లభ్యం

రాంబిల్లి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకయ్యపాలెం సముద్రంలో బోటు బోల్తాపడిన సంఘటనలో గల్లంతైన అచ్యుతాపురం మండలం పూడిమడక శివారు కడపాలెంకు చెందిన మేరుగు జగన్ (20) మృతదేహం శనివారం లభ్యమైయ్యిందని సీఐ నర్సింగరావు తెలిపారు. గల్లంతైన జగన్ కోసం గాలించగా శనివారం ఉదయం పూడిమడక సముద్రతీరంలో మృతదేహం లభ్యమైందన్నారు. జగన్ తండ్రి అచ్చయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నర్సింగరావు తెలిపారు.

చర్లపల్లి మీదుగా రైళ్ల రాకపోకలు

... 5వ పేజీ తరువాయి

ఏప్రిల్ 24 నుంచి విశాఖ-సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ (18503), 25 నుంచి సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ (18504), సంబల్‌పూర్-నాందేడ్ ఎక్స్‌ప్రెస్ (20809), 26 నుంచి నాందేడ్-సంబల్‌పూర్ ఎక్స్‌ప్రెస్ (20810), విశాఖ-నాందేడ్ ఎక్స్‌ప్రెస్ (20811), 27 నుంచి నాందేడ్-విశాఖ ఎక్స్‌ప్రెస్ (20812) రైళ్లు చర్లపల్లి, మౌలాలి జి క్యాబిన్, దయానందనగర్ మీదుగా రాకపోకలు సాగిస్తాయి.



కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు





పట్టువస్త్రాలు సమర్పిస్తున్న చంద్రబాబు దంపతులు, బీఆర్ నాయుడు



శ్రీవారికి పట్టువస్త్రాలు తీసుకెళుతున్న సీఎం చంద్రబాబు దంపతులు



గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు లడ్డూ ప్రసాదం అందజేస్తున్న టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

అమరావతిలో.. శ్రీవారి కల్యాణోత్సవం

రాజధాని అమరావతి వెంకటపాలెంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ప్రప్రథమంగా శనివారం శ్రీవారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చరణల మధ్య అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడి కల్యాణాన్ని తిలకించిన భక్తజన సందోహం పరవశించింది. విద్యుత్ వెలుగులతో కల్యాణ ప్రాంగణం కాంతులీనగా భక్తుల జయజయధ్వానాల మధ్య కన్నుల పండువగా జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దంపతులు, గవర్నర్ అబ్దుల్ నజీర్ తదితరుల సమక్షంలో టీటీడీ వేద పండితులు స్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులను భాగస్వాములను చేస్తూ కైంకర్యాలను నిర్వహించారు.

-తుళ్లూరు, ఆంధ్రజ్యోతి



చంద్రబాబుకు లడ్డూ ప్రసాదం అందజేస్తున్న బీఆర్ నాయుడు



వెంకటపాలెంలోని వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న గవర్నర్ అబ్దుల్‌నజీర్, సీఎం చంద్రబాబు దంపతులు, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తదితరులు



సీఎం చంద్రబాబుకు వేంకటేశ్వరస్వామి జ్ఞాపికను అందజేస్తున్న టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు

మైనింగ్ మాఫియా

... 5వ పేజీ తరువాయి

యథేచ్ఛగా పేలుడు సామగ్రి వినియోగిస్తున్నారు. ఒక్కసారి పేలుడు నిర్వహిస్తే కనీసం వంద లారీలకు తక్కువ కాకుండా రాయి అందుబాటులోకి వస్తుంది. దీనివల్ల క్వారీల నిర్వాహకులకు కూలీల ఖర్చు బాగా తగ్గుతుంది. ఈ తరహా పేలుళ్లను గతంలోనూ నిర్వహించారు.. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తరువాత కూడా నిర్వహిస్తూనే వున్నారు. అధికారంలో ఏ పార్టీ వున్నప్పటికీ, క్వారీల నిర్వాహకుల అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది.

ఒకే వే బిల్లుతో పలువాహనాల్లో రాయి రవాణా

రాయి లేదా కంకర రవాణా చేసే లారీలు తప్పనిసరిగా వే బిల్లు వుండాలి. అయితే ఒకే వే బిల్లుతో పదుల సంఖ్యలో లారీలతో బండరాళ్లను తరలించుకుపోతున్నారు. అనకాపల్లి మండలంలోని మార్టూరు, మామిడిపాలెం, ఊడేరు, హెచ్ఎస్ఆర్ అగ్రహారం, మాకవరం, కుంచంగి, కూండ్రం, రొంగలివానిపాలెం గ్రామాల పరిధిలోని క్వారీల నుంచి నిత్యం వందల సంఖ్యలో టిప్పర్లు, లారీల్లో బండరాళ్లను తరలిస్తున్నారు. ఒకటి, రెండు ప్రముఖ సంస్థల పేరున ఉన్న లీజు పత్రాల ఆధారంగా నకిలీ వేబిల్లులతో అనధికార క్వారీల నుంచి కంకర, నల్లరాయి రవాణా చేస్తున్నారు. గనులు, రవాణా, పోలీసు శాఖల తనిఖీలు నామమాత్రం కావడం, కొందరు స్థానిక ప్రజాప్రతినిధులు అండగా వుండడంతో అక్రమ క్వారీల నిర్వాహకుల వ్యాపారం మూడు టిప్పర్లు, ఆరు లారీల చందంగా సాగిపోతున్నది. స్థానికులు ఎవరైనా ఫిర్యాదు చేస్తే.. గనుల శాఖ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అప్పుడప్పుడు క్వారీల్లో తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నారు. కొన్ని వాహనాలను స్వాధీనం చేసుకొని మొక్కుబడిగా అపరాధ రుసుం విధించి వదిలేస్తున్నారు. అక్రమంగా తరలిపోతున్న దానిలో అధికారులు పట్టుకుంటున్నది పట్టుమని పది శాతం కూడా వుండడంలేదు. గనుల శాఖ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఏడీ అశోక్‌కుమార్ ఇటీవల అనకాపల్లి మండలంలోని పలు క్వారీల్లో తనిఖీలు నిర్వహించి, రాయి తరలిస్తున్న 14 లారీలను స్వాధీనం చేసుకున్నారు. కుంచంగి, కూండ్రం, మార్టూరు, మామిడిపాలెం, మాకవరం పరిసరాల్లో పలు కంకర క్వారీలను సీజ్ చేశారు. ఇది జరిగి వారం రోజులు గడవక ముందే అవే క్వారీల్లో బోరు బ్లాస్టింగులు, కంకర, బండరాళ్ల అక్రమ రవాణా యథావిధిగా సాగిపోతున్నది.

రాయల్టీ, జీఎస్టీ ఎగవేత

అనుమతి పొందిన క్వారీల్లో క్యూబిక్ మీటరు నల్లరాయి తవ్వితే ప్రభుత్వానికి రూ.90 లేదా టన్నుకు రూ.60 వంతున రాయల్టీ చెల్లించాలి. ప్రతి క్యూబిక్ మీటరు బండరాయికి 5 శాతం జీఎస్టీని వాణిజ్య పన్నుల శాఖకు చెల్లించాలి. అయితే అనుమతి లేకుండా నిర్వహిస్తున్న క్వారీల నుంచి ప్రభుత్వానికి రాయల్టీ, జీఎస్టీ రావడంలేదు.

నీలంపేటలో వ్యక్తి ఆత్మహత్య

నర్సీపట్నం, మార్చి 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని నీలంపేట గ్రామానికి చెందిన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం ఎస్ఐ రాజారావు అందించిన వివరాలిలా ఉన్నాయి. నీలంపేట గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ పెట్ల నూకన్న నాయుడు(52) డయాబెటీస్ వ్యాధి కారణంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. మనస్తాపానికి గురై జీవితం మీద విరక్తి కలిగి శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో విషం తాగి ఆత్మహత్యకు యత్నించాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని కుటుంబ సభ్యులు నర్సీపట్నం ప్రాంతీయ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడని ఎస్ఐ రాజారావు తెలిపారు. నూకన్ననాయుడు కుమారుడు రాజేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.



పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

... 5వ పేజీ తరువాయి

పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ఆరు పరీక్ష కేంద్రాల్లో అదనపు భద్రత ఏర్పాట్లు చేయడమే కాకుండా ఆయా కేంద్రాలకు సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించామని డీఈఓ చెప్పారు.

పరీక్షలకు 22,042 మంది విద్యార్థులు

జిల్లాలో పదో తరగతి పరీక్షలకు 20,774 మంది రెగ్యులర్, 1,258 మంది ప్రైవేటు.. మొత్తం 22,042 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. రెగ్యులర్ విద్యార్థుల్లో బాలురు 10,435 మంది, బాలికలు 10,338 మంది ఉన్నారు. సోమవారం నుంచి ఈ నెల 31వ తేదీ వరకు ఆయా తేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. రంజాన్ పండగ 31న వస్తే చివరి పరీక్ష ఏప్రిల్ ఒకటో తేదీకి మారుతుంది. జిల్లాలో ఆరు సమస్యాత్మక పరీక్షా కేంద్రాలను అధికారులు గుర్తించారు. నాతవరం మండలం డి.యర్రవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాయకరావుపేట ప్రభుత్వ ఉన్నతపాఠశాల, దేవరాపల్లి మండలం తెనుగుపూడిలోని ఏపీఎస్‌డబ్ల్యూ గురుకుల పాఠశాల, చోడవరం మండలం లక్కవరం జడ్పీ ఉన్నత పాఠశాల, రాంబిల్లి మండలం దిమిలి జడ్పీ ఉన్నత పాఠశాల, మాడుగుల మండలం తాటిపర్తిలోని ఏపీటీడబ్ల్యూ గురుకుల పాఠశాల ఉన్నాయి. పరీక్షల పర్యవేక్షణకు ప్రత్యేకంగా ఐదు స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు. విద్యార్థులెవరూ కింద కూర్చొని పరీక్ష రాయాల్సిన అవసరం లేదని, అన్ని కేంద్రాల్లో బెంచీలు వున్నాయని అధికారులు చెబుతున్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి గంట ముందు చేరుకోవాలని సూచించారు.

జీవనం భారమై..పిల్లలకు దూరమై...

... 5వ పేజీ తరువాయి

ఉద్దేశంతోనే ఆశ్రమానికి వచ్చేశానంటూ తన స్నేహితుడికి చెప్పి కన్నీటి పర్యంతమయ్యారు. మరికొందరు పిల్లలు...తల్లిదండ్రులకు ఒక ఆయాను ఏర్పాటుచేసి ఎప్పుడో ఒకసారి చుట్టం చూపుగా వచ్చి చూసి వెళుతున్నారు. ఇటువంటి వాళ్లు నగర పరిధిలోని అనేక ప్రాంతాల్లో ఉన్నారు. 'మా ఇంటికి వస్తే మీకే ఇబ్బందిగా ఉంటుంది...ఇక్కడే ఉండండి' అంటూ చెప్పి వెళ్లిపోతుంటారని హెచ్‌బీ కాలనీకి చెందిన 73 ఏళ్ల వృద్ధుడు పేర్కొన్నాడు.

బయటకు రాకూడదని..

వృద్ధాప్యంలో ఎంతోమంది తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. కానీ, బయటకు రానివ్వరు. పిల్లల పరువు పోకూడదన్న ఉద్దేశంతో వృద్ధాశ్రమాల్లో చేరుతున్నవాళ్లు కూడా వారి కుటుంబ సభ్యులు విషయాలను బయట వారికి చెప్పేందుకు ఇష్టపడరు. ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో చెప్పాల్సి వచ్చినా..వారి గురించి ఎవరికీ చెప్పవద్దంటూ కోరుతుంటారు. తమ వల్ల పిల్లలకు చెడ్డపేరు రాకూడదని కోరుకుంటుంటారు.

పిల్లలు చేరదీయకపోవడంతో మానసిక వేదన

- డాక్టర్ ముత్యాల బాలాజీ, సైకాలజిస్ట్



వృద్ధాప్యంలో పిల్లలు దూరంగా పెట్టడం వల్ల తీవ్ర మానసిక వేదనను అనుభవిస్తుంటారు. కష్టపడి చదివించి, ప్రయోజకులను చేస్తే ఇప్పుడు పట్టించుకోవడం లేదని బాధపడుతుంటారు. మానసికంగా కుంగి పోతున్నామని, నిద్ర కూడా పట్టడం లేదంటూ నెలకు ముగ్గురు, నలుగురు వస్తుంటారు. తాము ఒంటరి అయిపోయామన్న బాధ, భావన వారిలో అధికంగా ఉంటోంది. ఆ బాధ తగ్గేందుకు కౌన్సెలింగ్ ఇస్తుంటాం. పిల్లలు తమకు దగ్గరిలో ఉన్నా పట్టించుకోరని కొందరు వాపోతుంటారు. పిల్లల ప్రేమ పూర్వకమైన మాట వారిని మానసిక సమస్యలు, నిద్ర లేమి ఇబ్బందుల నుంచి బయటపడేలా చేస్తుంది. కానీ, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు పడుతున్న బాధలు పిల్లలకు పట్టడం లేదు. కనీసం వారి గురించి ఆలోచించే తీరిక కూడా ఉండడం లేదు. కొందరు తల్లిదండ్రులకు కావాల్సిన డబ్బులు, సౌకర్యాలు కల్పిస్తున్నారు. కానీ, అవి వారికి మానసిక ఆనందాన్ని కలిగించేందుకు దోహదం చేయడం లేదు. అన్నీ ఉన్నా కుటుంబం లేదన్న భావన ఆ వయసులో వారిని తీవ్రంగా వేధిస్తుంది.

